www.Praja Sangramam.com
# ప్రజా సంగ్రామం
ప్రజల కోసం - ప్రతి అక్షరం
ఎడిటర్ : ప్రసాద్ సగరపు
తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**
సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుం టున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవ గాహన..మీ ద్వారా కల్పించాలను కుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది ప్రజా సంగ్రామం తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.
**సీనియర్లకు ప్రాదాన్యం**
సంప్రదించవలసిన నెం : 9959818159

సంపుటి :2 సంచిక : 132 | బుధవారం 18, డిసెంబర్ 2024 | హైదరాబాద్ రంగారెడ్డి విజయవాడ, విశాఖపట్నం | పేజీలు : 8 , రూ.5.00



## దశలవారీగా స్కాలర్‌షిప్‌లు చెల్లిస్తాం.. డిప్యూటీ సీఎం భట్టి

వార్త 2లో



## మంచు వివాదంలో మరో ట్విస్ట్ విష్ణు ఏ తప్పు చేయలేదన్న తల్లి

వార్త 2లో



## ఈ ఏడాది జూలై తర్వాత కడుతున్న అక్రమ నిర్మాణాలను కూల్చేస్తాం

వార్త 2లో



## కేటీఆర్ చేసిన తప్పుకు బెయిల్ కూడా రాదు: మంత్రి కోమటి రెడ్డి

వార్త 2లో

# శాసనసభలో హరీశ్ రావు, భట్టి లడాయి



- అప్పులపై వాడీవేడి చర్చ
- సవాళ్లు,ప్రతిసవాళ్లతో దద్దరిల్లిన సభ
- అప్పులుపై చర్చకు సిద్ధమన్న హరీశ్ రావు
- ఏడాదిలోనే రూ1 లక్ష 27 వేల కోట్లు అప్పు చేసిన ప్రభుత్వం
- తాము చేసింది 51 వేల కోట్ల చేశామన్న భట్టి
- భట్టిపై ప్రివిలేజ్ మోషన్.. చర్చ జరగాలని హరీశ్ పట్టు

శాసనసభలో రాష్ట్ర అప్పులు, ఎఫ్ ఆర్ ఎం బి రుణ పరిమితిపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, బిఆర్ఎస్ మాజీ ఆర్థిక మంత్రి మధ్య వాడీవేడి చర్చ సాగింది.. ఒకరిపై ఒకరు సవాళ్లు విసురుకున్నారు.. నేడు ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర అప్పుల వివరాలను సభలో ప్రకటించారు. 2024 నవంబర్ వరకు ప్రభుత్వం గ్యారంటీ ఇచ్చిన రుణాలు రూ.51,200 కోట్లు అని వెల్లడించారు.

వార్త 2లో

# మండలిలో మూసీ రణం

- డీపీఆర్ లేకుండా అప్పులా నిలదీసిన కవిత
- అప్పుకోసం వరల్డ్ బ్యాంకు దగ్గరికి ఎలా వెళ్లారు
- ఏమీ లేకుండానే కేంద్ర మంత్రిని ఫండ్స్ కోసం ఎందుకు కలిశారు
- పలు అంశాలను లేవనెత్తిన బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎమ్మెల్సీలు
- ఆ నిధులన్నీ పునరుద్ధరణ కోసం కాదన్న మంత్రి శ్రీధర్‌బాబు
- ఈ విషయంలో ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని ఆగ్రహం
- మూసీ సుందరీకరణపై మండలిలో వాడీవేడి చర్చ



శాసన మండలిలో నేడు మూసీ పునరుజ్జీవనంపై బిఆర్ఎస్ ఎమ్మెల్సీలు కవిత, రాజు, కాంగ్రెస్ ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి అడిగిన ప్రశ్నలకు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సమాధానమిచ్చారు. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. మూసీ సుందరీకరణ కోసం డీపీఆర్ ఇప్పుడు చేస్తున్నాం అంటున్నారు.. మరి డీపీఆర్ లేకుండా వరల్డ్ బ్యాంకుకు రూ.4100 కోట్లు అప్పు కావాలని ఎలా అడిగారని ప్రశ్నించారు.

వార్త 2లో

# మన వైద్యుల సేవలు మరువలేం

- ఎయిమ్స్ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- ప్రపంచ వ్యాప్తం మన డాక్టర్లకు గుర్తింపు
- ఆరోగ్య వంత సమాజం కోసం చేస్తున్నకృషి మరువలేం
- భారతీయ మహిళలు అన్ని రంగాలలో పురోగమిస్తున్నారు
- యువ వైద్యులు అత్యుత్తమ సేవలందించాలి
- ఎయిమ్స్ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

వార్త 2లో



భారత మహిళలు, యువతులు అన్ని రంగాలలో ఉన్నతి సాధించాలని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆకాంక్షించారు. నేడు జరిగిన మంగళగిరి ఎయిమ్స్ తొలి స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

# విపక్షాల నిరసనల మధ్య 3 బిల్లులకు ఆమోదం

హైదరాబాద్: ప్రజా సంగ్రామం

తెలంగాణ శాసనసభ సమావేశాలు విపక్షాల నిరసనల మధ్య కొనసాగుతున్నాయి. వికారాబాద్ జిల్లా లగచర్ల ఘటనపై అసెంబ్లీలో చర్చించాలని విపక్షాలు పట్టుబట్టాయి. వాయిదా తీర్మానాల కోసం బీఆర్ఎస్, బీజేపీ డిమాండ్ చేశాయి. బీఆర్ఎస్, బీజేపీ సభ్యుల నిరసనల మధ్యే శాసనసభ మూడు కీలక బిల్లులను ఆమోదించింది. యంగ్ ఇండియా ఫిజికల్ ఎద్యుకేషన్, స్పోర్ట్స్ వర్సిటీ బిల్లు, విశ్వవిద్యాలయాల చట్ట సవరణ బిల్లు, తెలంగాణ జీఎస్టీ సవరణ బిల్లులకు ఆమోదం లభించింది. ఎలాంటి చర్చ లేకుండానే ఈ మూడు బిల్లులకు సభ ఆమోదం తెలపడం గమనార్హం. రాష్ట్ర పర్యాటక విధానంపై స్వల్పకాలిక చర్చ అనంతరం సభ బుధవారానికి వాయిదా పడింది.





ఈ రోజు హైద్రాబాద్ ఆంధ్రజ్యోతి కార్యాలయంలో ఆంధ్రజ్యోతి మేనేజింగ్ డైరెక్టర్ రాధాకృష్ణ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన హైకోర్టు అడ్వకేట్ మరియు ప్రజాసంగ్రామం తెలుగు దినపత్రిక ఎడిటర్ ప్రసాద్ సగరపు

# దశలవారీగా స్కాలర్ షిప్ లు చెల్లిస్తాం.. డిప్యూటీ సీఎం భట్టి

వికారాబాద్, ప్రజా సంగ్రామం

విద్యార్థుల స్కాలర్ షిప్, ఫీజు బకాయిలను 20వ తేదీ నుండి దశలవారీగా చెల్లిస్తామని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర సచివాలయంలోని ఆయన చాంబర్ లో రాష్ట్రంలోని జూనియర్, డిగ్రీ బి.ఎడ్ కళాశాలల యాజమాన్య సంఘాల ప్రతినిధులతో స్కాలర్ షిప్, ఫీజు బకాయిల విషయమై చర్చించేందుకు ఆయన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్య సంఘం తరపున రాష్ట్ర అధ్యక్షులు గౌరి సతీష్, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కే.శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు పార్థసారథి, మల్లేశం, మధుసూదనరెడ్డి, శ్రీనివాస్ చౌదరి, జహీర్ లతో కూడిన 8మంది సభ్యుల బృందం పాల్గొని గత మూడు సంవత్సరాల నుండి స్కాలర్ షిప్, ఫీజు బకాయిలు రాక కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నామని, సిబ్బందికి జీతాలు చెల్లించలేక, భవనాలకు అద్దెలు కట్టలేక, చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక తీవ్ర మనో వేదనకు గురవుతున్నామని తెలిపారు.

# మంచు వివాదంలో మరో ట్విస్ట్

### విష్ణు ఏ తప్పు చేయలేదన్న తల్లి

### తన పుట్టిన రోజున కేక్ తో తన ఇంటికి వచ్చిన మాట వాస్తవం

### జనరేటర్ల లో పంచదార పోయలేదని పోలీసులకు లేఖ

### మంచు మనోజ్ ఫిర్యాదులో వాస్తవలేదని వివరణ

హైదరాబాద్ ప్రజా సంగ్రామం

ప్రముఖ సినీ నటుడు మోహన్ బాబు కుటుంబ వివాదం నేపథ్యంలో మోహన్ బాబు భార్య నిర్మల తొలిసారి స్పందించారు. ఇంట్లో విష్ణు గొడవ చేసినట్టు జరుగుతున్న ప్రచారంపై ఆమె స్పష్టతనిచ్చారు. ఈ విషయంపై పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ కు ఆమె లేఖ రాశారు. డిసెంబర్ 14న నా పుట్టినరోజు సందర్భంగా విష్ణు జల్ పల్లిలోని మా ఇంటికి కేకు తీసుకొచ్చి సెలబ్రేట్ చేశాడని లేఖలో ఆమె పేర్కొన్నారు. ఆరోజు విష్ణు గొడవ చేశాడంటూ పోలీసులకు మనోజ్ ఫిర్యాదు చేసినట్టు తనకు తెలిసిందని చెప్పారు. ఆరోజు విష్ణు ఎలాంటి గొడవ చేయలేదని తెలిపారు. బర్త్ డే సెలబ్రేషన్ తప్ప గొడవ జరగలేదని పేర్కొన్నారు. ఇంటికి వచ్చి తన గదిలో ఉన్న వస్తువులను తీసుకుని, కాసేపు తనతో మాట్లాడి వెళ్లాడని చెప్పారు. తమ ఇంటిపై మనోజ్ కు ఎంత హక్కు ఉందో విష్ణుకు కూడా అంతే హక్కు ఉందని తెలిపారు. మనోజ్ ఫిర్యాదులో నిజం లేదని చెప్పారు. తాము ఇక్కడ పనిచేయలేమని చెప్పి ఇంట్లో పని చేస్తున్న వాళ్లు మానేశారని ఇందులో కూడా విష్ణు ప్రమేయం లేదని తెలిపారు.

# ఈ ఏడాది జూలై తర్వాత కడుతున్న అక్రమ నిర్మాణాలను కూల్చేస్తాం

### అంతకు ముందు నిర్మాణాల జోలికి పోము

### తేల్చి చెప్పిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

### అనుమతులంటే వారికి జోలికి వెళ్లం

### చెరువుల్లో.. బఫర్ జోన్లలో.. ఎఫ్ టి ఎల్ జోన్ కట్టడాలు వద్దు

### అక్కడ నిర్మాణాలుంటే కూల్చివేస్తాం

### ప్రతి సోమవారం హైడ్రా కార్యాలయంలో ప్రజావాణి

### ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తాం

హైదరాబాద్ ప్రజా సంగ్రామం

అన్ని అనుమతులు ఉంటే ఎలాంటి ఇబ్బంది లేదని.. అలా కాకుండా చెరువుల్లో.. బఫర్ జోన్లలో.. ఎఫ్ టి ఎల్ పరిధిలో చేపడుతున్న నిర్మాణాలను కూల్చేస్తామని వార్నింగ్ ఇచ్చారు హైడ్రా కమిషనర్ రంగనాథ్.కూకట్ పల్లిలోని కాముని చెరువు, మైసమ్మ చెరువులను నేడు ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2024 జులై తర్వాత కడుతున్న అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని చెప్పారు. హైడ్రా ఏర్పడక ముందు ఉన్న నిర్మాణాల జోలికి వెళ్లబోమన్నారు. గతంలో అనుమతులు తీసుకొని ఇప్పుడు నిర్మి స్తున్నవాటిని కూల్చబోమన్నారు. పర్మిషన్లు తీసుకోకుండా అక్రమంగా నిర్మించుకున్న భవనాలపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. కొత్తగా తీసుకున్న అనుమతులను హైడ్రా తనిఖీలు చేస్తుం దన్నారు. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా చెరువుల పరిరక్షణకు హైడ్రా పనిచేస్తుందన్నారు రంగనాథ్. పేదవాళ్లు, చిన్నవాళ్ల జోలికి హైడ్రా వెళ్లబోదన్నారు. పేదవాళ్ల ఇండ్లు హైడ్రా కూల్చివేస్తుందనే తప్పుడు ప్రచారం నమ్మొద్దని చెప్పారు.

# మండలిలో మూసీ రణం

### డీపీఆర్ లేకుండా అప్పులా నిలదీసిన కవిత

### అప్పుకోసం వరల్డ్ బ్యాంకు దగ్గరికి ఎలా వెళ్లారు

### ఏమీ లేకుండానే కేంద్ర మంత్రిని ఫండ్స్ కోసం ఎందుకు కలిశారు

### పలు అంశాలను లేవనెత్తిన బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎమ్మెల్సీలు

### ఆ నిధులన్నీ పునరుద్ధరణ కోసం కాదన్న మంత్రి శ్రీధర్‌బాబు

### ఈ విషయంలో ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని ఆగ్రహం

### మూసీ సుందరీకరణపై మండలిలో వాడీవేడి చర్చ

హైదరాబాద్ : ప్రజా సంగ్రామం

శాసన మండలిలో నేడు మూసీ పునరుజ్జీవనంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు కవిత, రాజు, కాంగ్రెస్ ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి అడిగిన ప్రశ్నలకు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సమాధానమిచ్చారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. మూసీ సుందరీకరణ కోసం డీపీఆర్ ఇప్పుడు చేస్తున్నాం అంటున్నారు.. మరి డీపీఆర్ లేకుండా వరల్డ్ బ్యాంకుకు రూ.4100 కోట్లు అప్పు కావాలని ఎలా అడిగారని ప్రశ్నించారు. మూసీ డీపీఆర్ ఇంకా అవ్వకుంటే.. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసి రూ. 14 వేల కోట్లు కావాలని ఏ ప్రాతిపదికన అడిగారని నిలదీశారు. గ మండలిలో మూసీ సుందరీకరణపై వాడీవేడిగా చర్చ జరిగింది.

## ఎంఆర్‌డీసీఎల్ ద్వారా డీపీఆర్

కాగా, మండలిలో సభ్యుల ప్రశ్నలకు మంత్రి శ్రీధర్ బాబు సమాధానమిస్తూ.. మూసీ అభివృద్ధి కోసం మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా డీపీఆర్ రూపొందిస్తున్నామని తెలిపారు. వరల్డ్ బ్యాంకుకు ప్రభుత్వం ఇచ్చిన రూ.4,100కోట్ల ప్రతిపాదనలు మూసీ ప్రక్షాళన ప్రతిపాదనలు కాదని, మూసీ ఇరువైపుల ట్రంక్ సివరేజీ లైన్లు కావాలని మెట్రో వాటర్ వర్క్స్ ఎస్టిమేట్స్ అని స్పష్టం చేశారు. డీపీఆర్ ఫైనలైజ్ కాదని, నిధులపైన స్పష్టత ఇంకా రాలేదని చెప్పారు. మూసీ రివర్ బెడ్ లో నివసిస్తున్న పేదలకు మంచి నాణ్యమైన జీవనం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సుందరీకరణ అంటే అక్కడి పేదల జీవితాల్లో వెలుగు తీసుకొచ్చే అంశమన్నారు.

# శాసనసభలో హరీశ్ రావు, భట్టి లడాయి

### అప్పులపై వాడీవేడి చర్చ

### సవాళ్లు,ప్రతిసవాళ్లతో దద్దరిల్లిన సభ

### అప్పులుపై చర్చకు సిద్ధమన్న హరీశ్ రావు

### ఏడాదిలోనే రూ1 లక్ష 27 వేల కోట్లు అప్పు చేసిన ప్రభుత్వం

### తాము చేసింది 51 వేల కోట్ల చేశామన్న భట్టి

### భట్టిపై ప్రివిలేజ్ మోషన్.. చర్చ జరగాలని హరీశ్ పట్టు

హైదరాబాద్ ప్రజా సంగ్రామం

శాసనసభలో రాష్ట్ర అప్పులు, ఎఫ్ ఆర్ ఎం బి రుణ పరిమితిపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, బిఆర్ఎస్ మాజీ ఆర్థిక మంత్రి మధ్య వాడీవేడి చర్చ సాగింది.. ఒకరిపై ఒకరు సవాళు విసురుకున్నారు.. నేడు ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర అప్పుల వివరాలను సభలో ప్రకటించారు. 2024 నవంబర్ వరకు ప్రభుత్వం గ్యారంటీ ఇచ్చిన రుణాలు రూ.51,200 కోట్లు అని వెల్లడించారు.

## ఇప్పటికే రూ.1లక్ష 27 వేల కోట్ల అప్పు

దీనికి అడ్డు తగిలిన హరీశ్ రావు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ సర్కార్ ఏడాది పాలనలోనే రూ.1.27 వేల కోట్ల అప్పు చేసిందని ఫైర్ అయ్యారు. ఈ లెక్కన రాబోయే ఐదేళ్లలో ప్రభుత్వం రూ.6.36 వేల కోట్ల అప్పు చేయబోతోందని అన్నారు. అప్పులపై ప్రభుత్వ పెద్దలు నోటికొచ్చినట్లుగా ఏది పడితే అది మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. రాష్ట్రానికి రూ.7 లక్షల కోట్ల అప్పు ఉందనేది పూర్తిగా అవాస్తవని ఈ విషయంలో తాను ఛాలెంజ్ చేస్తానని హరీశ్ రావు సవాల్ విసిరారు.ప్రస్తుతం రాష్ట్రానికి రూ.4.47 లక్షల కోట్ల అప్పు ఉంటే.. రూ.7 లక్షల కోట్ల అప్పు ఉన్నట్టుగా చెబుతున్నారని మండిపడ్డారు. అందుకే తాము రాష్ట్ర అప్పులపై ప్రివిలేజ్ మోషన్ ఇచ్చామని స్పష్టం చేశారు. అయితే, తాము ఇచ్చిన ప్రివిలేజ్ మోషన్లపై ఈ సమావేశాల్లోనే చర్చ పెట్టాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

## అధికారం కోల్పోయినా మార్పు రాలేదు

అయితే, ఆ వ్యాఖ్యలకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. రాష్ట్రంలో అధికారం కోల్పోయాక కూడా బీఆర్ఎస్ పార్టీ నాయకుల్లో ఏ మాత్రం మార్పు రాలేదని.. సభలు వాస్తవాలు మాట్లాడాలని కౌంటర్ ఇచ్చారు. అప్పుల పూర్తి లెక్కలను తాము స్పష్టంగా వివరించి చెప్పామని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చేసిందని ఫైర్ అయ్యారు. పైగా చేసిన అప్పులను దాచేసి.. తిరిగి తమపైనే నిందలు వేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. చేసిన అప్పులు దాచడమే కాకుండా.. తిరిగి తమపైకి మాటల దాడికి పాల్పడుతున్నారని ఫైర్ అయ్యారు భట్టి చేసిందంతా చేసి తమపైనే ప్రివిలేజ్ మోషన్ ఇచ్చారని ధ్వజమెత్తారు.సభను బీఆర్ఎస్ పూర్తిగా తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ఇంకెన్నాళ్లు ప్రజలను ఏమార్చుతారని ఫైర్ అయ్యారు. అసెంబ్లీ లో చర్చ జరగాలనే తాము శ్వేతపత్రం విడుదల చేశామని అన్నారు. రాష్ట్ర అప్పులపై తాము చర్చకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అప్పులపై సభలో చర్చకు భట్టి చేసిన సవాలును తాము స్వీకరిస్తున్నామని.. చర్చకు సిద్ధమని హరీశ్ రావు ప్రకటించారు.

## సభాపతికి గౌరవం ఇవ్వడంలా..

తనకు హరీశ్ రావు మీదర చాలా గౌరవం ఉందని.. కానీ, అలాంటి వ్యక్తి సభ అన్న.. సభాపతి అన్న గౌరవం లేకుండా మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు భట్టి. బీఏసీలో సమావేశం నుంచి వాకౌట్ చేయాల్సిన అవసరం ఏముందని హరీశ్ రావును ప్రశ్నించారు. రాష్ట్రంలో అధికారం పోయాక బీఆర్ఎస్ పార్టీకి మతిపోయిందిన భట్టి విక్రమార్క ధ్వజమెత్తారు. గడిచిన పదేళ్లలో బీఏసీ సమావేశం ఎలా నిర్వహించారో మర్చిపోయారా అంటూ చురకలంటించారు. గతంతో పాటించిన నిబంధన లే తాము ఇప్పుడు పాటించాలి కదా అని సెటైర్లు వేశారు. సభలో కూడా ఎవరైనా రూల్ బుక్ ప్రకారమే నడుచుకోవాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.

# మన వైద్యుల సేవలు మరువలేం

### ఎయిమ్స్ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

### ప్రపంచ వ్యాప్తం మన డాక్టర్లకు గుర్తింపు

### ఆరోగ్య వంత సమాజం కోసం చేస్తున్నకృషి మరువలేం

### భారతీయ మహిళలు అన్ని రంగాలో పురోగమిస్తున్నారు

### యువ వైద్యులు అత్యుత్తమ సేవలందించాలి

## ఎయిమ్స్ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

మంగళగిరి ప్రజా సంగ్రామం

భారత మహిళలు, యువతులు అన్ని రంగాలలో ఉన్నతి సాధించాలని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆకాంక్షించారు. నేడు జరిగిన మంగళగిరి ఎయిమ్స్ తొలి స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నలుగురు విద్యార్థులకు బంగారు పతకాలు రాష్ట్రపతి ప్రధానం చేశారు. అలాగే ఎయిమ్స్ తొలి బ్యాచ్ కు చెందిన 49 మంది ఎంబీబీఎస్ విద్యార్థులకు రాష్ట్రపతి పట్టాలు అందజేశారు.అనంతరం రాష్ట్రపతి ముర్ము మాట్లాడుతూ.. "పానకాల స్వామికి నా ప్రార్థన.. లక్ష్మీనరసింహ స్వామి ఆశీస్సులు అందరికీ ఉండాలి.. యువ వైద్యులుగా మీరందరూ అత్యుత్తమ సేవలందించాలి. ఇప్పుడు డాక్టర్లు అయిన వారిలో 2/3 వంతు మహిళా డాక్టర్లు. ఎయిమ్స్ మొదటి బ్యాచ్‌గా మీరందరూ గుర్తుంటారు" అని తెలిపారు.

## ఆరోగ్యంపై దృష్టి పెట్టండి.

దేశ ప్రజలందరూ ఆరోగ్యవంతులుగా ఉండాలని.. పూర్తి ఆరోగ్యంపై అందరూ దృష్టి పెట్టాలని రాష్ట్రపతి సూచించారు. ప్రతీరోజూ ఆరోగ్యక రమైన వాతావరణం ఉండేలా చూసుకోవాలన్నారు. యోగాసనాలు, ప్రాణాయామాలు చేయడం ఆరోగ్యంగా ఉండటానికి అవసరమన్నారు. సమయం, పరిస్థితులను బట్టి ప్రతీ మనిషి జీవనశైలి ఉండాలని వెల్ల డించారు. మెడికల్ టెక్నాలజీ ఎడ్యుకేషన్‌తో అందరికీ ఉపయోగపడే సేవలు అందిస్తారని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా దేశ ప్రజలకు ఆరోగ్య సేవలు తేలిగ్గా అందించడమే ధ్యేయమన్నారు.

## మన వైద్యుల సేవలు మరవలేనవి

ప్రపంచపటంలో భారతదేశం మెడికల్ సేవలలో అందుబాటులో ఉండే దేశంగా నిలవటానికి మన డాక్టర్ల సేవలు మరువలేనివని కొనియాడారు. ప్రతీ రోగికీ సేవలందించాలి.. ప్రతీ డాక్టర్ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలి స్పష్టం చేశారు. యువ డాక్టర్లు సేవ చేయడానికే ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నానన్నారు. ఆరోగ్యకరమైన, అభివృద్ధి సాధించే భారతదేశం మనందరికీ కావాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు.

# కేటీఆర్ చేసిన తప్పుకు బెయిల్ కూడా రాదు: మంత్రి కోమటి రెడ్డి

హైదరాబాద్:

### బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్ల దుస్తులు ధరించి అసెంబ్లీకి రావటంపై మంత్రి కోమటిరెడ్డి

వెంకటరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశా రు. ఈ సందర్భంగా ఆయన అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద చిట్ చాట్‌గా మాట్లాడారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారాక రామావు చేసింది పెద్ద తప్పు అని, ఆయన జైలుకు వెళ్ళక తప్పదని అన్నారు. కేటీఆర్ ఏడేండ్ల వరకు జైల్లోనే ఉండాల్సి వస్తుందని, ఆయన చేసిన తప్పుకు బెయిల్ కూడా రాదని మంత్రి అన్నారు. కేటీఆర్‌కు బెయిల్ రావాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మొక్కు తున్నారని, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు శబరిమల వెళ్ళటానికి నల్ల దుస్తులు ధరించినట్లుందని మంత్రి కోమటిరెడ్డి ఎద్దేవా చేశారు. శబరికి వెళ్లి కేటీఆర్ అరెస్టు అయితే బెయిల్ రావాలని మొక్కుతారని, అంతర్జాతీయ చట్టాల ప్రకారం కేటీఆర్‌కు బెయిల్ వచ్చే ఛాన్స్ లేదని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోతే ఎంఐఎం ఊరుకోదు

### ఆందోళన చేయటానికి సిద్ధంగా ఉన్నాం : అక్బరుద్దీన్ ఓవైసీ

హైదరాబాద్, ప్రజా సంగ్రామం

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోతే ఎంఐఎం ఊరుకోదు అని ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ హెచ్చరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని బకాయిలను బీఆర్ఎస్ ప్రభుత్వం చెల్లించింది. బీఆర్ఎస్ పెట్టిన బకాయిలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించాల్సిందే అని ఓవైసీ డిమాండ్ చేశారు. శాసనసభలో జీరో అవర్ సందర్భంగా ఎమ్మెల్యే ఓవైసీ ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశాన్ని ప్రస్తావించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయకపోవడం వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు, కాలేజీల యాజమాన్యాలు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ నిధుల విడుదల చేయకపోవడంతో 7 లక్షల మంది విద్యార్థులు ప్రతి ఏడాది నష్టపోతున్నారు. ఈ నిధులు విడుదల కాకపో వడంతో విద్యార్థులకు యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. విద్యార్థుల వద్ద ఫీజులు వసూలు చేసి కాలేజీలు నడుపుతున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఆగిపోవడం కారణంగా.. 20 లక్షల మంది విద్యార్థులు తీవ్రంగా బాధపడుతున్నారు. 4 లక్షల మంది టీచింగ్ స్టాఫ్ సమయానికి జీతాలు పొందలేకపోతున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం మరిచిపోవద్దు అని ఎమ్మెల్యే అక్బరుద్దీన్ సూచించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఆగిపోవడంతో చాలా కాలేజీలు మూతపడుతున్నాయి. ఏడాది కాలం నుంచి ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు కూడా విడుదల చేయడం లేదు. ఇది బర్నింగ్ ఇష్యూ. దయచేసి అడుగుతున్నా.. సగంలో సగం అయినా నిధులు విడుదల చేయాలి. విద్యార్థుల జీవితాలతో ఎందుకు ఆడుకుంటున్నారు. ఏదో నోట్ చేసుకుంటున్నాం.. అని మంత్రులు చెప్పొద్దు. ఈ విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మరిచిపోవద్దు. తప్పకుండా నిధులు విడుదల చేయండి. ఫీజు రియింబర్స్‌మెంట్ చెల్లించడం ప్రభుత్వాల బాధ్యత. నిధులు విడుదల చేయకపోతే ఎంఐఎం పార్టీ ఆందోళనలు చేపడుతుంది. నిరసనలు వ్యక్తం చేస్తాం. అన్ని పార్టీలు మద్దతు పలకాల్సిన అవసరం ఉంది అని ఎమ్మెల్యే ఓవైసీ కోరారు. ఇక ఇదే అంశంపై మాట్లాడేందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రయత్నించగా, స్పీకర్ మైక్ ఇవ్వలేదు.


# మన ఊరు..మన బడిపై శాసన మండలిలో ప్రస్తావన

### మొదలు పెట్టిన పనులకు బిల్లులు చెల్లించాలని

### గుత్తా సుఖేందర్‌రెడ్డి సూచన

హైదరాబాద్, ప్రజా సంగ్రామం

గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన మన ఊరు మన బడి పథకాన్ని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శాసనమండలిలో ప్రస్తావించారు. మన ఊరు మన బడి పథకం కింద మొదలుపెట్టిన పాఠశాలల బిల్లులు చెల్లించి, ఆ పాఠశాలలను పూర్తి చేయండి అని కాంగ్రెస్ ప్రభుత్వానికి గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన మన ఊరు మన బడి పథకం కింద చాలా గ్రామాల్లో పాఠశాల భవనాలు అసంపూర్తిగా ఉన్నాయని తెలిపారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాల్సిన అవసరం ఉందని, ఉదాహరణకు నా ఊర్లోనే మన ఊరు మన బడి పథకం కింద జిల్లా పరిషత్ హైస్కూల్‌ను తీసుకున్నారని, స్లాబ్ వేశారు. గోడలు, కిటికీలు లేవు. ఇప్పుడు కొత్త ప్రభుత్వం.. ఆ పథకాన్ని అమ్మ ఆదర్శ పాఠశాలలుగా మార్చిందని పేర్కొన్నారు. అసంపూర్తిగా మిగిలి ఉన్న భవనాలను పూర్తి చేస్తే బాగుంటుందని అన్నారు. కాబట్టి మీరు మన ఊరు మన బడి పథకం కింద నిర్మించిన భవనాల కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలన్నారు. అంతేకాకుండా మిగిలి ఉన్న పనులను వీలైనంత త్వరగా పూర్తి చేస్తే



బాగుంటుందని పేర్కొన్నారు. పిల్లలు చెట్ల కింద కూర్చొనే పరిస్థితి వచ్చిందని, ఎందుకంటే చాలా చోట్ల భవనాలు సగం నిర్మాణాల వద్దే ఆగిపోయాయని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. స్పెషల్ డ్రైవ్ కింద ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని వీటిని పూర్తి చేయాలని మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తీసుకెళ్లారు.

# మందేసీ... చిందేసిన ఎమ్మెల్యే

## వారం తరువాత వీడియోలు వైరల్

**బాపట్ల,**

ఓ నేత పుట్టిన రోజు వేడుకల్లో షాంపైన్ పొంగించడానికి ఎమ్మెల్యేకు ప్రొటోకాల్ గుర్తుచేసి దానిని ఓపెన్ చేసే మహద్భాగ్యం సదరు నేతకు కల్పించడం, మందేసి చిందేయడం వీటన్నింటికీ బాపట్లలోని పాండురంగాపురం బీచ్ వేదికగా నిలిచింది. ఈ నెల 11న బాపట్లకు చెందిన బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ పుట్టిన రోజు కావడంతో, పదో తేదీ అర్ధరాత్రి నుంచే పాండురంగాపురం బీచ్ వేదికగా వేడుకలకు తెర తీశారు. బాపపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత అనంత వర్మతో పాటు పలువురు నేతలు, అనుచరులు ఈ వేడుకల్లో భాగస్వాములయ్యారు. వేడుకల్లో ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ మందు గ్లాసు చేతిలో పట్టుకుని చిందేసిన వీడియోలు నెట్టింట వైరల్ కావడంతో పాటు వారి మధ్య జరిగిన సంభాషణలు కూడా ప్రజల్లో చర్చకు దారి తీశాయి. వేడుకల్లో భాగంగా షాంపైన్ బాటిల్ ఓపెన్ చేసే క్రమంలో అన్నీ ఆయనే ఓపెన్ చేయాలా అని ఒకరంటే.. ప్రొటోకాల్ అని వైసీపీ నేత అనంతవర్మ అనడం, సదరు బాటిల్‌ను ఎమ్మెల్యే నరేంద్రవర్మే ఓపెన్ చేయడం ఇవన్నీ కూడా సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. పుట్టిన రోజు వేడుకలు జరిగి వారం గడిచాక అక్కడ అంతర్గతంగా జరిగిన వీడియోలు బయటకు రావడం వెనక అక్కడ వేడుకల్లో పాల్గొన్న వారే కావాలనే వీటిని బయటకు విడుదల చేశారనే అనుమానాన్ని నేతలు వ్యక్తం చేస్తున్నారు.

**సాధారణమే కానీ..**

ప్రైవేటు కార్యక్రమంగా జరిగిన పుట్టిన రోజు వేడుకల్లో మందేయడం, చిందేయడం, మ్యూజికల్ నైట్ ఇవన్నీ కూడా సర్వ సాధారణమే. కానీ ఆ వేడుకల్లో పాల్గొన్నది ప్రస్తుతం టీడీపీ తరపున బాపట్ల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ కావడంతో ఆ మందు, విందులపై సర్వత్రా చర్చ నడుస్తోంది.

# ఎంపీ విజయసాయిరెడ్డి నా భార్యను లోబర్చుకున్నాడు

## న్యాయం చేయాలని ప్రజాదర్బార్‌లో లోకేశ్‌కు వినతి

**అమరావతి,**

వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి అక్రమాలను బయటపెట్టి.. పోరాడుతున్నందుకు తనను బదిలీ చేయించారని, తన భార్యను లోబర్చుకొని విశాఖపట్నంలో రూ.1500 కోట్ల విలువైన భూములు కొల్లగొట్టారని శాంతి భర్త మదన్ మోహన్ ఆరోపించారు. విజయసాయికి డిఎన్ఎ పరీక్షలు నిర్వహించి వాస్తవాలు నిగ్గుతేల్చాలని మంత్రి నారా లోకేష్‌కు కళింగిరి శాంతి భర్త మదన్ మోహన్ విజ్ఞప్తి చేశారు. తనకు న్యాయం చేయాలని కోరారు. ఉండవల్లి నివాసంలో నారా లోకేష్ ప్రజాదర్బార్‌కు విచ్చేసిన మదన్ మోహన్... మంత్రి లోకేష్‌ను కలిసి తన గోడును వెళ్లబోసుకున్నారు. తాను ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్యాకింగ్ (ఐఐపి)లో అసిస్టెంట్ డైరక్టర్‌గా పనిచేస్తున్నానని, ఎంపీ విజయసాయి రెడ్డి తన భార్య కళింగిరి శాంతిని లోబర్చుకొని విశాఖలో ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు పెద్దఎత్తున భూములు కొల్లగొట్టారని ఆరోపించారు.

# జమిలి బిల్లుకు టీడీపీ మద్దతు

**ఢిల్లీ,**

జమిలి బిల్లుకు మంగళవారం పార్లమెంట్ సమావేశాల్లో తెలుగుదేశం పార్టీ మద్దతు తెలిపింది. జమిలీ బిల్లుకు మద్దుతు ఇస్తున్నట్లు లోక్‌సభలో తెలిపారు. జమిలి బిల్లును తదుపరి చర్చకు తీసుకోవడంపై ఇవాళ లోక్‌సభలో ఓటింగ్ ప్రక్రియ చేపట్టారు. కొత్త పార్లమెంట్ భవనంలో తొలిసారి ఓటింగ్ జరుగుతుంది. లోక్‌సభలో పూర్తి ఎలక్ట్రానిక్ పద్ధతిలో ఓటింగ్ ప్రక్రియ జరుగుతుంది. ఓటింగ్ విధానాన్ని సభ్యులకు లోక్‌సభ సెక్రటరీ జనరల్ వివరించారు. టీడీపీ ఎంపీ, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు బిల్లుకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. బిల్లు ప్రవేశపెట్టడాన్ని స్వాగతిస్తూ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కీలక వ్యాఖ్యలు చేశారు. మార్పునకు సీఎం చంద్రబాబు ఎప్పుడు ముందుంటారని తెలిపారు. జమిలీ ఎన్నికల వల్ల ఎన్నికల ఖర్చు తగ్గుతుందన్నారు. మీడియా రిపోర్టులు ఆధారంగా జనరల్ ఎన్నికలకు రూ. 6 వేల కోట్లు ఖర్చు అయ్యిందని వివరించారు. జమిలి ఎన్నికల నిర్వహణ వల్ల ఓటింగ్ శాతం ( 7శాతం) పెరుగుతుందని అన్నారు. జమిలి ఎన్నికల నిర్వహణ వల్ల ఎన్నికల కమిషన్ ఖర్చు, రాజకీయ పార్టీల ఖర్చు తగ్గుతుందని పెమ్మసాని చంద్రశేఖర్ వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా జమిలి ఎన్నికలు పెట్టడం మంచిదేనని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. అయితే జమిలి ఎన్నికలకు ఇంకా సమయం ఉందని పేర్కొన్నారు. వన్ నేషన్.. వన్ ఎలక్షన్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని, దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఏ విధంగా చెబితే ఆ విధంగా నడుచుకుంటామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జమిలి ఎన్నికల కోసం పార్లమెంట్లో చట్టం చేయబోతోందని, దానిని అందరూ ఆమోదించాలని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. వన్ నేషన్ - వన్ ఎలక్షన్ బిల్లుకు టీడీపీ పార్టీ మద్దతిస్తుందని టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. అభివృద్ధికి అనుకూల బిల్లు కాబట్టి మద్దతిస్తున్నామన్నారు. దేశంలో సుపరిపాలనకు ఈ బిల్లు ఎంతగానో దోహదపడుతుందని చెప్పారు. అభివృద్ధి, సుపరిపాలనపై చర్చ జరిగినప్పు డు సీఎం చంద్రబాబు నాయుడు ఎప్పుడు ముందుంటారని లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు.

# గుజరాత్‌లో రోడ్డు ప్రమాదం.. ఆరుగురు మృతి

**గాంధీనగర్,**

గుజరాత్ రాష్ట్రంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. భావ్‌నగర్ జిల్లాలోని జాతీయ రహదారిపై డంపర్ ట్రక్కును ఓ ప్రైవేట్ బస్సు బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోయారు.మంగళవారం ఉదయం 6 గంటల సమయంలో ట్రాపాజ్ గ్రామ సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. భావ్‌నగర్ నుంచి మహువ వైపు వెళ్తున్న బస్సు.. డంపర్ ట్రక్కును వెనుకనుంచి బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురు ప్రాణాలు కో ల్పోగా.. సుమారు 10 మంది గాయపడినట్లు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ హర్షద్ పటేల్ తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

# మరోసారి స్కూళ్లకు బాంబు బెదిరింపు

**న్యూఢిల్లీ,**

దేశ రాజధాని ఢిల్లీలో స్కూళ్లకు బాంబు బెదిరింపులు రావడం నిత్యకృత్యంగా మారింది. గత వారం రోజుల్లో ఏకంగా మూడుసార్లు ఢిల్లీ పాఠశాలలకు ఇలాంటి బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా మరోసారి బెదిరింపులు వచ్చాయి. మంగళవారం ఉదయం ఢిల్లీలోని కొన్ని పాఠశాలలకు బాంబు బెదిరింపులు వచ్చినట్లు ఢిల్లీ పోలీసులు తెలిపారు. దక్షిణ ఢిల్లీలోని ఇండియన్ పబ్లిక్ స్కూల్, నార్త్ వెస్ట్ ఢిల్లీలోని సరస్వతి విహార్‌లో గల ఓ పాఠశాలకు బెదిరింపులు వచ్చినట్లు చెప్పారు. గుర్తు తెలియని వ్యక్తులు ఇ-మెయిల్ ద్వారా బెదిరింపులకు పాల్పడినట్లు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఆయా పాఠశాలల వద్దకు చేరుకొని విద్యార్థులను, సిబ్బందిని ఖాళీ చేయించారు. అనంతరం బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సాయంతో పాఠశాలల ఆవరణలో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

# వచ్చే ఏడాది బీజేపీకి కొత్త అధ్యక్షుడు

**న్యూఢిల్లీ,**



కొత్త ఏడాదిలో భారతీయ జనతా పార్టీ నూతన జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోనున్నట్లు తెలిసింది. ఈ మేరకు ఇప్పటికే అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియను మొదలు పెట్టినట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. ఈ ఎంపిక ప్రక్రియ వచ్చే ఏడాది ఫిబ్రవరికల్లా పూర్తి అవుతుందని పేర్కొన్నాయి. పార్టీ రాజ్యాంగం ప్రకారం.. జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకునే ప్రక్రియను ప్రారంభించే ముందు కనీసం సగం రాష్ట్ర యూనిట్లలో సంస్థాగత ఎన్నికలు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇందులో భాగంగానే ప్రస్తుతం జరుగుతున్న సంస్థాగత ఎన్నికలు సజావుగా సాగుతున్నాయని పార్టీ వర్గాలు తెలిపాయి. సగానికి పైగా రాష్ట్ర యూనిట్లలో పోలింగ్ ప్రక్రియ జనవరి మధ్య నాటికి పూర్తయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఫిబ్రవరి చివరికి జేపీ నడ్డా స్థానంలో కొత్త అధ్యక్షుడు బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉందని ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి. కాగా, ప్రస్తుతం బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా జేపీ నడ్డా ఉన్న విషయం తెలిసిందే. 2020లో ఆయన బీజేపీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు. ఇక ఇటీవలే కేంద్రంలో ఎన్డీయే కూటమి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నడ్డాను కేంద్ర మంత్రి వర్గంలోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఆయన పార్టీ జాతీయ అధ్యక్షుడితోపాటు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రిగానూ వ్యవహరిస్తున్నారు. ఇక పార్టీ చీఫ్ పదవీకాలం మూడు సంవత్సరాలే. దీంతో ఇటీవలే ఆయన పదవీకాలం ముగిసింది. అయితే, 2024 లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నడ్డా పదవీకాలాన్ని పొడిగించారు.

## బీజేపీ కొత్త అధ్యక్షుడు ఎవరు?

మరోవైపు తదుపరి పార్టీ అధ్యక్షుడు ఎవరన్న దానిపై జోరుగా చర్చ నడుస్తున్నది. కేంద్ర మంత్రులుగా పనిచేస్తున్న వారిలోనే ఒకరికి జాతీయాధ్యక్షుడి బాధ్యతలు అప్పగిస్తారా..? లేక కొత్త వారిని తీసుకుంటారా..? అనే విషయంపై తీవ్రంగా చర్చ జరుగుతోంది. ఇదే సమయంలో రేసులో పలువురి పేర్లు కూడా వినిపిస్తున్నాయి. మహారాష్ట్ర మాజీ మంత్రి, బీజేపీ జనరల్ సెక్రటరీ వినోద్ తావ్డే పేరు రేసులో ప్రధానంగా వినిస్తున్నది. బీఎల్ సంతోష్ తర్వాత పార్టీ జనరల్ సెక్రటరీల్లో అత్యంత ప్రభావవంతమైన నేతగా తావ్డేకు పేరున్నది. అలాగే తెలంగాణకు చెందిన కే లక్ష్మణ్ కూడా రేసులో ఉన్నారు. ప్రస్తుతం ఆయన పార్టీ ఓబీసీ మోర్చా చీఫ్‌గా వ్యవహరిస్తున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం ఆయనకు ఉన్నది. రేసులో సునీల్ బన్సల్ పేరు కూడా వినిపిస్తున్నది. ఆయన తెలంగాణ, బెంగాల్, ఒడిశా రాష్ట్రాల ఇన్‌చార్జిగా ఉన్నారు. ఎంపీ ఓం మాథుర్ కూడా అధ్యక్ష రేసులో ఉన్నారు. మరోవైపు, పార్టీ తొలి మహిళా అధ్యక్షురాలిగా కేంద్ర మాజీ మంత్రి స్మృతి ఇరానీ నియమితులయ్యే అవకాశమున్నట్టు వార్తలు వస్తున్నాయి.

# లోక్‌సభ ముందకు జమిలి బిల్లు

**న్యూఢిల్లీ,**

ఒకే దేశం-ఒకే ఎన్నిక లక్ష్యంతో దేశమంతా ఒకేసారి నిర్వహించేందుకు రూపొందించిన బిల్లు మంగళవారం లోక్‌సభ ముందుకు వెళ్లింది. దీనికోసం ప్రతిపాదించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా మరో బిల్లును కేంద్రం మంగళవారం సభలో ప్రశేపెట్టింది. ఈ బిల్లులను కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ సభలో ప్రవేశపెట్టారు. విస్తృత సంప్రదింపులు జరిపేందుకు గానూ పార్లమెంటు ఉభయసభల ఉమ్మడి కమిటీకి ఈ బిల్లును సిఫారసు చేయాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను మేఘ్వాల్ కోరారు. ఎంపీల సంఖ్య ఆధారంగా ఆయా పార్టీలకు ఈ కమిటీలో చోటు కల్పించనున్నారు. ఏ పార్టీ తరఫున ఎంతమంది సభ్యులు ఉంటారో స్పీకర్ సాయంత్రానికి ప్రకటించనున్నారు. అతిపెద్ద పార్టీగా ఉన్న బీజేపీ నుంచి కమిటీ చైర్మన్ ఉండనున్నారు. కమిటీలో ఉండేందుకు ఎంపీల పేర్లను ఇవాళే ప్రతిపాదించాలని రాజకీయ పార్టీలను స్పీకర్ కోరనున్నారు. ప్రాథమికంగా ఈ కమిటీ కాలపరిమితి 90 రోజులు విధించనున్నారు. తర్వాత ఈ గడువును పొడిగించే అవకాశం ఉంది. కాగా, జమిలి ఎన్నికలు నిర్వహించేందుకు 32 రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వగా, 15 పార్టీలు వ్యతిరేకించినట్టు ఇప్పటికే రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ప్రకటించింది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్‌సభకు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలను నిర్వహించడమే జమిలి ఎన్నికల ప్రధాన ఉద్దేశం. వాస్తవానికి మన దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ కొత్తదేమీ కాదు. 1952లో తొలి సాధారణ ఎన్నికలు మొదలుకొని, 1967 వరకు లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు చాలావరకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే అనంతర కాలంలో సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడకపోవడం, గడువుకు ముందే పలు రాష్ట్రాల శాసనసభలను బర్తరఫ్ చేయడం తదితర కారణాలతో జమిలి ఎన్నికలు పట్టాలు తప్పాయి. దీంతో లోక్‌సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు జరపడం మొదలైంది. అసలు జమిలి ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారన్న చర్చ పెద్దయెత్తున జరుగుతున్నది. జమిలి ఎన్నికలకు అపాయింటెడ్ తేదీగా లోక్‌సభ తొలిసారి సమావేశమైన రోజును గుర్తించాలని కోవింద్ కమిటీ సిఫారసు చేసింది. ఈ లెక్కన ఈ లోక్‌సభ తొలి సమావేశం గత జూన్ 24న జరిగింది. అంటే లోక్‌సభ కాలపరిమితి తీరిపోయే నాటికి అంటే జూన్ 24, 2029లోపు జమిలి ఎన్నికలను నిర్వహించాల్సి ఉంటుంది. దీన్ని విశ్లేషిస్తే, 2029లోనే జమిలి ఎన్నికలు ఉండొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఎన్డీయే కూటమిలో మిత్రపక్షంగా ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబు కూడా జమిలి ఎన్నికలు 2029లోనే అంటూ పరోక్షంగా సంకేతాలు ఇచ్చారు. అలాగే, తన పూర్తి పదవీకాలాన్ని వదులుకోవడానికి ప్రధాని మోదీ సిద్ధంగా లేరని, ఈ క్రమంలో 2029లోనే జమిలి ఎన్నికలు ఉండొచ్చని మరికొందరు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే, 2027లో, 2028లో కూడా జమిలి ఎన్నికల నిర్వహణను కొట్టిపారేయలేమని, బిల్లు చట్టంగా మారాక, ఇది అంత కష్టతరమైన పనేమీకాదని మరికొందరు వాదిస్తున్నారు. ఇదిలాఉండగా.. సాధారణ ఎన్నికలు జరిగిన తర్వాత సమావేశమయ్యే తొలి లోక్‌సభ సమావేశంలో జమిలి బిల్లును రాష్ట్రపతి నోటిఫై చేయాలని, ఆ రోజును అపాయింటెడ్ డేగా తీసుకొంటే.. ఆ తర్వాత ఐదేండ్లకు జమిలి ఎన్నికలు నిర్వహిస్తారన్న వాదనను కూడా కొందరు తెరమీదకు తీసుకొస్తున్నారు. ఇదేజరిగితే, జమిలి ఎన్నికలు 2034లోనే జరుగొచ్చని ఇంకొందరు అభిప్రాయపడుతున్నారు.

# బడిలో ఉండాల్సిన ఆస్పత్రి పిల్లలు పడకలపై ఉన్నారు..?

## కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ హరీశ్‌రావు

**హైదరాబాద్,**

కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ పాఠశాలలన్నీ అధ్వాన్నంగా మారాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. బడిలో ఉండాల్సిన పిల్లలు.. అనారోగ్యంతో ఆస్పత్రి పడకలపై ఉంటున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. ఖమ్మం జిల్లా దానవాయిగూడెం బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో చోటు చేసుకున్న ఘటనపై హరీశ్‌రావు స్పందించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం ఖమ్మం జిల్లా దానవాయిగూడెం బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో చదువుతున్న విద్యార్థిని ప్రాణాల మీదికి తెచ్చింది. మార్చి నుంచి నవంబర్ వరకు లక్ష్మీ భవానీ కీర్తి అనే విద్యార్థిని 15 సార్లు ఎలుకలు కొరికితే అధికారులు ఏం చేసున్నట్లు? అనేక సార్లు ఆస్పత్రికి వచ్చినా ఎందుకు సరైన వైద్యం అందించలేదు. తీవ్ర అనారోగ్యం పాలై మంచం పడితే అధికారులు ఏం చేస్తున్నట్లు? ఇది అత్యంత అమానవీయ ఘటన అని హరీశ్‌రావు పేర్కొన్నారు. అనేకసార్లు రేబిస్ వ్యాక్సిన్ ఇవ్వడం వల్ల కాళ్లు చచ్చు పడిపోయిన దారుణమైన పరిస్థితి. గురుకులాల్లో ఇంత దారుణమైన పరిస్థితులు ఉంటే, గురుకుల బాటతో పేరుతో ఒక్కరోజు ప్రచారం చేసి చేతులు దులుపుకున్నారు. కాంగ్రెస్ పాలనలో బడిలో పాఠాలు వినాల్సిన పిల్లలు, అనారోగ్యంతో ఆసుపత్రి పడకలపైకి చేరుతుండడం ఆందోళన కలిగిస్తున్నది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, తీవ్రంగా అనారోగ్యం పాలైన లక్ష్మీ భవానీ కీర్తిని నిమ్స్ ఆసుపత్రికి తరలించి అత్యుత్తమ వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఎలుకలు కొరికిన ఇతర విద్యార్థుల ఆరోగ్యాలు సంరక్షించాలని, మంచి వైద్యం అందించాలని కోరుతున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# వేములవాడలో ఏనుగుల రాకేశ్‌రెడ్డి శాంతిహోమం

**రాజన్న సిరిసిల్ల,**

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వేములవాడ రాజన్న కోడెలను కబేళాలకు తరలించడంతో, ఇదే అంశంపై మెజారిటీ ప్రజల విశ్వాసాలను కాపాడటం కోసం, రాజన్న కోడెల విశిష్ఠత కాపాడటం కోసం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనలతో మంగళవారం వేములవాడలో స్థానిక నాయకులతో కలిసి శాంతి హోమం జరిపించినట్లు ఏనుగుల రాకేశ్ రెడ్డి పేర్కొన్నారు. పరమ శివుడు, ఆదిదేవుడు, రుద్రేశ్వరుడు వేములవాడ రాజన్న కోడెలను కబేళాలకు తరలించిన పాపానికి, పాప ప్రక్షాళన కోసం, ప్రాయశ్చిత్తం కోసం ఓరుగల్లు ప్రజల తరుపున, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని రాజన్న భక్తుల తరుపున, కోట్లాది హిందువుల పక్షాన కేటీఆర్ సూచనలతో వేములవాడలో శాంతి హోమం నిర్వహించినట్లు రాకేశ్ రెడ్డి తెలిపారు. రాజు తప్పు చేసినా, మంత్రి తప్పు చేసినా ఆ ప్రభావం రాజ్యం మీద, ప్రజల మీద కూడా ఉంటుంది. కాబట్టి, ఆ ప్రభావం నుండి రక్షించుకోవడమే మా ఉద్దేశ్యం అని రాకేశ్ రెడ్డి స్పష్టం చేశారు. ఓరుగల్లు ఒక గొప్ప శైవ క్షేత్రం. అడుగడుగునా శివాలయాలలో విలసిల్లుతున్న గడ్డ, సుమారు 400 ఏళ్లపాటు ఓరుగల్లు రాజధాని కేంద్రంగా పాలన చేసిన కాకతీయులు గొప్ప శివ భక్తులు. అలాంటి, ప్రాంతం నుండి ప్రాతినిధ్యం వహిస్తూ, ప్రజా విశ్వాసాలకు విరుద్ధంగా స్వయంగా తన సిఫారసుతో రాజన్న కోడెలను కోతకు పంపి ప్రజల నమ్మకాలను, మనోభావాలను హత్య చేసింది మంత్రి కొండా సురేఖ. కాబట్టి, అంతటి అపచారానికి ప్రాయశ్చిత్తంగా, ఓరుగల్లు బిడ్డగా, శివ భక్తుడిగా ఆ పరమ శివుడికి శాంతి కలిగించడం కోసం శాంతి హోమం నిర్వహించి, కోడెను చెల్లించడం జరిగిందని ఏనుగుల రాకేశ్ రెడ్డి తెలిపారు.



# ప్లకార్డులతో నిరసనలు తెలిపిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

## సభను వాయిదా వేసిన గుత్తా సుఖేందర్

**హైదరాబాద్,**

రైతుల పట్ల అమానవీయంగా ప్రవర్తిస్తున్న కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. లగచర్ల ఘటనపై శాసన మండలిలో చర్చకు బీఆర్ఎస్ సభ్యులు పట్టుబట్టారు. కానీ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.. సభ్యుల ఆందోళనల మధ్య రేపటికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. లగచర్ల రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలని నినాదాలు చేశారు. ఇదేమీ రాజ్యం.. ఇదేమీ రాజ్యం.. దొంగల రాజ్యం, దోపిడీ రాజ్యం అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఇక కౌన్సిల్ నుంచి బయటకు వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు.. మండలి ఆవరణలో తమ నిరసనను కొనసాగించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



ప్రజా సంగ్రామం

సంపాదకీయం...

# వలస కూలీల నాట్లు-ఊళ్లో కూలీల అగచాట్లు



ఈ సంవత్సరం వర్షాలు సకాలంలో కురవడంతో రాష్ట్రంలో ప్రాంతాలను బట్టి, వాతావరణాన్ని బట్టి సకాలంలో వ్యవసాయ సీజన్ ప్రారంభమైంది. ఉత్తరాంధ్ర, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణ, గుంటూరు, కర్నూలు, ప్రకాశం ప్రాంతాలలో జులై, ఆగష్టు మాసాలలో, దక్షిణ ప్రాంతాలైన నెల్లూరు, చిత్తూరు, కడపలలో లేట్ ఖరీఫ్ అక్టోబర్, నవంబర్ నెలలో ప్రారంభమైంది. ప్రస్తుతం ఈ ప్రాంతాలలో ముమ్మరంగా వ్యవసాయ పనులు జరుగుతున్నాయి. ప్రధానమైన పంట వరి. అలాగే మెట్ట ప్రాంతాలలో వివిధ రకాలైన పంటలు కూడా సాగవుతున్నాయి.గ్రామాల్లో వరి నాట్లు ముమ్మరంగా సాగుతున్నా స్థానిక వ్యవసాయ కూలీలకు మాత్రం పనులు దొరకడం లేదు. సంవత్సరం మొత్తం మీద 30 రోజుల కూడా కూలీ పనులు వుండటం లేదు. కారణం ముఖ్యంగా వ్యవసాయంలో యంత్రాలు రావడం. పంటల సాగులో మార్పులు రావడం (ఉదా: డ్రమ్ సీడింగ్ చల్లటం లాంటి పనులు). ప్రస్తుతం 'వలస కూలీలు' మరో ముఖ్య కారణం. బయట రాష్ట్రాల నుండి (బెంగాల్, బీహార్) కూలీలు రావడంతో స్థానిక కూలీలకు పనులు దొరకడం లేదు. కూలీలు గ్రామాల్లో పనులు లేకపోవడంతో పట్టణ ప్రాంతాలకు వ్యవసాయేతర పనులకు వెళుతున్నారు. ప్రధానంగా ఇటుకబట్టీ పనులు, భవన నిర్మాణ పనులు, హొటళ్ళలో క్లీనింగ్ పనులకు, అలాగే పట్టణాల్లో ఇళ్ళలో పాచి పనులకు (మహిళలు) వెళుతున్నారు. ఒక వేళ కూలి దొరికినా కనీస వేతనం వచ్చే పరిస్థితి లేదు. నారువేతలు మొత్తం కాంట్రాక్ట్ పద్ధతిలో ఎక్కువ శ్రమను ధారపోయాల్సిన పరిస్థితి వస్తున్నది. ఉదయం 6.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు ఒళ్ళు హూనం అయ్యేలా పనిచేస్తే కేవలం రూ.500, రూ.600 వచ్చే పరిస్థితి. ఇది ఊళ్ళో కూలీల పరిస్థితి.

## వలస కూలీల పరిస్థితి

ఎక్కడో వేల కిలో మీటర్ల దూరం నుండి ప్రధానంగా బీహార్, బెంగాల్ ప్రాంతాల నుండి పేదలు పొట్ట చేత పట్టుకొని మహిళలను, పసిబిడ్డలను తీసుకొని ఇక్కడి గ్రామాలకు వస్తున్నారు. మధ్యవర్తులు, డీలర్లు చూపిన పశువుల కొట్టాలు, పాడుబడిన ఇళ్లు, బస్ షెల్టర్లు, మొండి గోడల మధ్య ప్లాస్టిక్ కవర్లు కప్పుకొని మురికి కూపాలలో, పురుగు, పుట్ర లెక్క చేయకుండా బిక్కు బిక్కుమంటూ దుర్భరంగా జీవిస్తూ కాయకష్టం చేస్తున్నారు. వీళ్ళు కూడా కాంట్రాక్టు పద్ధతులలోనే నాట్లు వేస్తున్నారు. ఒక ఎకరా నారు పెరికి నారు మోసుకొని నాట్లు వేస్తే మధ్యవర్తి రైతు దగ్గర రూ.4500 నుండి రూ.4600 తీసుకుంటారు. డిమాండ్ ఎక్కువైతే రూ.5000 వరకు తీసుకొని వీరికి మాత్రం కేవలం రూ.3200, రూ.3500 మాత్రమే ఇస్తున్నారు. మిగిలిన డబ్బులు వసతుల పేరు మీద (గ్యాస్, బియ్యం, గోధుమ పిండి, కూరగాయలు, ఆటో (ట్రాన్స్‌పోర్టు) మధ్యవర్తులు, డీలర్లు కాజేస్తున్నారు. ఒక్క నెల్లూరు జిల్లాలోనే ఈ లేట్ ఖరీఫ్‌లో 9 లక్షల ఎకరాల వరి సాగు జరుగుతుంది. స్థానిక కూలీలు 2 లక్షల ఎకరాల వరకు నాట్లు వేస్తున్నారు. మిగిలిన పొలమంతా కూడా రైతాంగం బెంగాల్ కూలీల చేతనే నాట్లు వేయిస్తున్నారు. వీళ్ళ చేత నాట్లు వేయించుకుంటే రైతుకు ఎటువంటి కష్టం లేకుండా ఇబ్బందులు లేకుండా శనగలు తిని, చెయ్యి కడుక్కున్నట్లుగా అన్ని పనులు కూలీలే చూసుకుంటారు (నారు పీకడం, నారు మోసుకోవడం, సాళ్లు తీయడం లాంటి పనులు). రైతులు కూడా వ్యవసాయానికి నారుమళ్లు సిద్ధం చేసే సమయంలోనే బెంగాల్ కూలీలను దృష్టిలో పెట్టుకొని నార్లు పోసుకుంటున్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ప్రస్తుతం సుమారు 50 వేల మంది వరకు బెంగాల్ కూలీలు వున్నారంటే పరిస్థితి ఏ స్థితిలో వుందో ఒకసారి ఆలోచించాలి. వ్యవసాయ సీజన్ మధ్యలో వచ్చినా ఇప్పటికి కూడా నెల్లూరు, కావలి, గూడూరు రైల్వే స్టేషన్లలో వలస కూలీలు దిగుతూనే వున్నారు. ప్లాట్‌ఫారమ్‌ల మీద మూటలతో పనికి పిలిచే వారి కోసం స్టేషన్లలో పడిగాపులు కాస్తున్నారు. రాష్ట్రం కాని రాష్ట్రం, జిల్లా కాని జిల్లా, ఊరు కాని ఊరు వచ్చిన కూలీలకు, మరీ ముఖ్యంగా మహిళలకు రక్షణ లేదు. వాళ్ళ అవసరాలకు చాటు మాటు లేదు. అనేక ఇబ్బందులు పడుతున్నారు. అలాగే కొన్ని చోట్ల పసిపిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా పని ప్రదేశంలో ఏదైనా ప్రమాదం జరిగితే ఆదుకునే దిక్కు లేదు. ఈ మధ్యనే నెల్లూరు జిల్లాలో కూలీలు వెళుతున్న ఆటోలు, ట్రాక్టర్లు బోల్తా పడి ఇద్దరు వలస కూలీలు చనిపోయిన పరిస్థితి. మరికొంత మందికి తీవ్రగాయాలై నెల్లూరు ప్రభుత్వ హాస్పిటల్‌లో, మరికొంతమంది ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం వారికి అండగా నిలిచి, చనిపోయిన కూలీలకు రైతుల చేత నష్టపరిహారం కట్టించి, వారి శవాలను వారి స్వగ్రామాలకు పంపించడానికి ప్రయత్నం చేసింది.

## వ్యవసాయ కార్మికుల పట్ల ప్రభుత్వాల చిన్నచూపు

దేశానికి అన్నం పెడుతున్న రైతాంగానికి వ్యవసాయ కార్మికులకు పాల కు లు మొండి చేయి చూపిస్తున్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదు. మద్దతు ధర చట్టం చేస్తానని చెప్పిన ప్రధానమంత్రి మాట తప్పి మోసం చేస్తున్నారు. అదే విధంగా వ్యవసాయాన్నే నమ్ముకున్న వ్యవసాయ కూలీలకు 6 గంటలు పని చేస్తే నారువేతల్లో జోన్ల ప్రకారం (మొదటి జోన్‌లో 443 రూపాయలు,

# పదేళ్లలో రూ.12 లక్షల కోట్ల రుణాలు మాఫీ

## సగం పిఎస్‌యుల్లోనే రద్దు

న్యూఢిల్లీ :

రెక్కాడితే కానీ డొక్కాడని పేదలు, చాలీచాలని జీతాలతో బతుకు బండిని లాగుతున్న మధ్యతరగతి జీవులు చెల్లించాల్సిన రుణ బకాయిలను బ్యాంకులు ముక్కు పిండి మరీ వసూలు చేస్తాయి. నోటీసులు జారీ చేస్తూ వారిని భయపెడుతుంటాయి. అప్పు తీర్చడం ఆలస్యమైతే తట్టా బుట్టా బయట పడేసి ఇంటి నుండి గెంటేస్తాయి. ఆస్తులు జప్తు చేసి నిలువ నీడ లేకుండా చేస్తాయి. అదే బడా బాబులైతే చూసీ చూడనట్లు వ్యవహరిస్తాయి. వందల కోట్ల అప్పులు ఎగవేసి దేశం వదిలి పారిపోతున్నా ఏమీ ఎరగనట్లే మిన్నకుండి పోతాయి. చివరికి వాటిని రానిబాకీల పద్దులో వేసి, రుణాలు మాఫీ చేసి చేతులు దులుపుకుంటాయి.

2014-15, 2023-24 ఆర్థిక సంవత్సరాల మధ్య కాలంలో అంటే గత పది సంవత్సరాలలో దేశంలోని వాణిజ్య బ్యాంకులు మాఫీ చేసిన రుణాల విలువ అక్షరాలా రూ.12.3 లక్షల కోట్లు. వీటిలో 53 శాతం (రూ.6.5 లక్షల కోట్లు) రుణాలను గత ఐదు సంవత్సరాల కాలంలోనే (2019-20, 2023-24 మధ్య) ప్రభుత్వ రంగ బ్యాంకులు మాఫీ చేశాయి. పార్లమెంటులో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా ప్రభుత్వం ఈ వివరాలు అందజేసింది. 2018-19 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకింగ్ రంగం మాఫీ చేసిన రుణాలు గరిష్ట స్థాయి అంటే రూ.2.4 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. 2015లో ఆస్తుల నాణ్యతా సమీక్ష ప్రారంభమైన తర్వాత ఈ స్థాయిలో రుణాలు రద్దు కావడం ఆ సంవత్సరమే జరిగింది. 2023-24లో అత్యల్పంగా రూ.1.7 లక్షల కోట్ల రుణాలను బ్యాంకులు మాఫీ చేశాయి. ఆ సమయంలో బ్యాంకులకు రావాల్సిన రుణ బకాయిల మొత్తం రూ.165 లక్షల కోట్లు. అందులో కేవలం ఒక శాతం మాత్రమే రద్దయింది. బ్యాంకింగ్ రంగ ఇంక్రిమెంటల్ రుణంలో ప్రభుత్వ బ్యాంకులు ప్రస్తుతం 51 శాతం వాటాను కలిగి ఉన్నాయి. 2022-23లో ఈ వాటా 54 శాతంగా ఉంది. 2020-2024 మధ్యకాలంలో అత్యధిక రుణాలు మాఫీ చేసిన బ్యాంకుల్లో ఎస్‌బిఐ మొదటి స్థానంలో ఉంది. ఆ దిగ్గజ బ్యాంక్ రూ.1,46,652 కోట్ల రుణాలను రద్దు చేయగా.. చేస్తే పంజాబ్ నేషనల్ బ్యాంక్ రూ.82,449 కోట్లు, యూనియన్ బ్యాంక్ రూ.82,323 కోట్లు, బ్యాంక్ ఆఫ్ బరోడా రూ.77,177 కోట్లు, బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.45,467 కోట్ల రుణాల మాఫీతో తర్వాతి స్థానాలలో నిలిచాయి. ఈ సంవత్సరం సెప్టెంబర్ 30వ తేదీ నాటికి ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకుల స్థూల పారు బకాయిలు వరుసగా రూ.3,16,331 కోట్లు, రూ.1,34,339 కోట్లుగా ఉన్నట్లు రిజర్వ్‌బ్యాంక్ తెలిపిందని ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి చెప్పారు. ఇది మొత్తం పారు బకాయిలలో వరసగా 3.01 శాతం, 1.86 శాతంగా ఉన్నదని వివరించారు.దేశంలోని బ్యాంకింగ్ కార్యకలాపాలలో ఎస్‌బిఐ ఐదో వంతు స్థానాన్ని ఆక్రమించింది. ఈ బ్యాంక్ గత పది సంవత్సరాల కాలంలో రెండు లక్షల కోట్ల రూపాయల రుణాలను రద్దు చేసింది. జాతీయ బ్యాంకుల్లో పంజాబ్ నేషనల్ బ్యాంక్ రూ.94,702 కోట్ల రుణాలు మాఫీ చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబర్ వరకూ ప్రభుత్వ రంగ బ్యాంకులు రూ.42,000 కోట్ల రుణాలు రద్దు చేశాయి. గత ఐదు సంవత్సరాల కాలంలో ఇది రూ.6.5 లక్షల కోట్లుగా నమోదైంది. రుణాలు రద్దు చేసినంత మాత్రాన బకాయిదారులు బాధ్యతల నుండి తప్పించుకోలేరని, ఈ నిర్ణయం వారికేమీ ప్రయోజనం కలిగించబోదని, ఆయా ఖాతాదారులపై ఇప్పటికే ప్రారంభించిన చర్యలు కొనసాగుతాయని మంత్రి చౌదరి తెలిపారు. బకాయిల వసూలు కోసం సివిల్ కోర్టులు లేదా రుణ రికవరీ ట్రిబ్యునల్స్‌లో దావా వేస్తామని, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని, నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌లో కేసులు పెడతామని, ఆస్తులను విక్రయిస్తామని తెలిపారు.

### తగ్గిన మొండి బాకీలు..

దేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకులు 2023-24లో అత్యధికంగా సగటున రూ.1.41 లక్షల కోట్ల నికర లాభాలు ఆర్జించాయని ప్రభుత్వం విడిగా ఓ ప్రకటన చేస్తూ తెలిపింది. ఆస్తుల నాణ్యత మెరుగుపడిందని, సెప్టెంబరులో స్థూల రానిబాకీల 3.12 శాతానికి పడిపోయిందని వివరించింది. 2024-25 తొలి అర్థ భాగంలో ప్రభుత్వ రంగ బ్యాంకులు రూ.85,520 కోట్ల నికర లాభాన్ని ఆర్జించాయి.




## రికార్డ్ స్థాయికి వాణిజ్య లోటు

### పెరిగిన దిగుమతులు



న్యూఢిల్లీ:

ప్రస్తుత ఏడాది నవంబర్‌లో భారత ఎగుమతులు తగ్గడం, దిగుమతులు భారీగా పెరగడంతో వాణిజ్య లోటు రికార్డ్ స్థాయికి ఎగిసింది. క్రితం నెలలో వాణిజ్య లోటు ఏకంగా 37.84 బిలియన్ డాలర్లకు చేరిందని సోమవారం కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ గణంకాలు వెల్లడించింది. ఇంతక్రితం అక్టోబర్‌లో ఇది 27.1 బిలియన్లుగా నమోదయ్యింది. గతేడాది నవంబర్‌లో 33.75 బిలియన్ డాలర్లుగా ఉన్న ఎగుమతులు ఈ ఏడాది 32.11 బిలియన్ డాలర్లకు క్షీణించాయి. గతేడాది నవంబర్‌తో పోలిస్తే ఈసారి దిగుమతులు 27శాతం పెరిగి 69.95 బిలియన్ డాలర్లకు ఎగిశాయి. 2023 నవంబర్‌లో 55.06 బిలియన్ల దిగుమతులు జరిగాయి. గడిచిన నెలలో బంగారం దిగుమతులు రికార్డ్ స్థాయిలో 14.8 బిలియన్లుగా నమోదయ్యాయి.

## విద్యా రుణాల్లో 50 శాతం పెరుగుదల : ఆక్సీలో

హైదరాబాద్ :

తెలుగు రాష్ట్రాల్లో ప్రతీ ఏడాది విద్యా రుణాల్లో 50 శాతం వృద్ధి నమోదవుతుందని ఆక్సీలో ఓవర్‌సీస్ లోన్స్ ప్రతినిధి శ్వేతా గురు తెలిపారు. ప్రముఖ ఎడ్యుకేషన్ ఫైనాన్స్ ఎన్‌బిఎఫ్‌సి అయిన ఆక్సిలో ఫిన్‌సర్వ్ గత 3 సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మార్కెట్‌ల నుండి ఏడాదికే డాదితో భారీ పెరుగుదల చోటు చేసుకుంటుందన్నారు. ఈ నేపథ్యంలో తమ ప్రయత్నాలను మరింత వేగవంతం చేస్తున్నామన్నారు. తమ శాఖల నెట్‌వర్క్‌ను విస్తరిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి ప్రతీ ఏడాది 65వేల మంది విద్యార్థులు విదేశాలకు వెళ్తున్నారన్నారు.



ప్రజా సంగ్రామం

బిజినెస్..

## 20 నుంచి ఎస్‌బిఐ మెగా ప్రాపర్టీ షో

### సొంతింటి కల నేరవేర్చుకోవచ్చు

### ఎస్‌బిఐ సిజిఎం రాజేష్ కుమార్

హైదరాబాద్ :

ప్రభుత్వ రంగంలోని అతి పెద్ద విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) మెగా ప్రాపర్టీ షోను నిర్వహించనున్నట్లు తెలిపింది. సోమవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ.. నగరంలోని హైటెక్స్‌లో డిసెంబర్ 20, 21, 22




తేదిల్లో ప్రాపర్టీ షోను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. గృహ రుణాల్లో ఎస్‌బిఐ మార్కెట్ లీడర్‌గా ఉందన్నారు. హైదరాబాద్ సర్కిల్‌లో 2024 నవంబర్ 30 నాటికి ఎస్‌బిఐ రూ.66,249 కోట్ల గృహ రుణ పోర్టుపోలియో కలిగి ఉందన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి నవంబర్ కాలంలో రూ.14,578 కోట్ల గృహ రుణాలు, రూ.5,732 కోట్ల టాప్‌అప్ రుణాలు జారీ చేశామన్నారు. మెగా ప్రాపర్టీ షోలో 50 పైగా పెద్ద బిల్డర్లు తమ ప్రాపర్టీలను ప్రదర్శన, విక్రయానికి అందుబాటులో ఉంటాయన్నారు. సొంతింటి కలను నెరవేర్చుకోవాలనుకునే వారికి మూడు రోజుల పాటు జరిగే ప్రాపర్టీ షో గొప్ప అవకాశమన్నారు.

## క్రౌన్ వెటర్నరీలో మార్స్ వెటర్నరీ పెట్టుబడులు

న్యూఢిల్లీ : క్రౌన్ వెటర్నరీ సర్వీసెస్‌లో పెట్టుబడి పెడుతున్న మార్స్ వెటర్నరీ హెల్త్ ప్రకటించింది. దీంతో భారత్‌లో పెంపుడు జంతువుల ఆరోగ్య సంరక్షణను అభివృద్ధి చేయడంలో ఈ పెట్టుబడి సహాయం చేయనుందని పేర్కొంది. స్థానిక పశువైద్య నిపుణులకు శిక్షణ, వనరులను అందించనున్నట్లు పేర్కొంది. ప్రస్తుతం ముంబయి, ఢిల్లీ, బెంగళూరు, హైదరాబాద్, పూణేలోని ఐదు నగరాల్లో ఎనిమిది క్రౌన్ వెట్ క్లినిక్‌లను కలిగి ఉన్నట్లు తెలిపింది. ఈ ఒప్పందంలో తాము 60 మంది పశువైద్యులతో సహా 240 మంది ఉద్యోగులకు అధునాతన శిక్షణా కార్యక్రమాలను అందించనున్నట్లు క్రౌన్ వెట్ వ్యవస్థాపకుడు ప్రతాప్‌సిన్హ్ గైక్వాడ్ పేర్కొన్నారు.

# గుజరాత్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

## ట్రక్కును ఢీకొన్న ప్రైవేట్ బస్సు

## ఆరుగురు మృత్యువాత

**గాంధీనగర్,**

గుజరాత్ రాష్ట్రంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. భావ్‌నగర్ జిల్లాలోని జాతీయ రహదారిపై డంపర్ ట్రక్కును ఓ ప్రైవేట్ బస్సు బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోయారు. మంగళవారం ఉదయం 6 గంటల సమయంలో ట్రాపాజ్ గ్రామ సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. భావ్‌నగర్ నుంచి మహువ వైపు వెళ్తున్న బస్సు.. డంపర్ ట్రక్కును వెనుకనుంచి బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురు ప్రాణాలు కోల్పోగా.. సుమారు 10 మంది గాయపడినట్లు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ హర్షద్ పటేల్ తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

# బియ్యం బొక్కిన వారిని వదలబోం

## పేర్ని నాని నీతులు మాని సమాధానం చెప్పాలి

## మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరిక

**అమరావతి,**

:పేదల బియ్యాన్ని పందికొక్కులా బొక్కిన ఏ ఒక్కర్నీ వదలబోమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. మంగళారం మీడియాతో మాట్లాడుతూ.. నీతులు చెప్పే మాజీ మంత్రి పేర్ని నాని బియ్యం కుంభకోణంపై ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. రూ.90 లక్షల విలువైన బియ్యం మాయం చేసి పారిపోయారని విరుచుకుపడ్డారు. పోయిన బియ్యానికి డబ్బులు చెల్లిస్తామని తన దోపిడీని ఒప్పుకున్నారన్నారు. గత ఐదేళ్ల పాలనలో లక్షల టన్నుల బియ్యాన్ని వైసీపీ మాఫియా బొక్కేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ పార్టీ ఒక దొంగల పార్టీ... వాళ్ల నాయకుడో గజదొంగ అంటూ వ్యాఖ్యలు చేశారు. తండ్రి కొడుకులు బందరు యువతను గంజాయి మత్తులో నెట్టారన్నారు. అవినీతి కోసం ఇంట్లో మహిళల్ని కూడా రోడ్డుకీడ్చడం దుర్మార్గమన్నారు. బియ్యం కుంభకోణంలో పేర్ని నాని అడ్డంగా బుక్కయ్యాడని మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. కాగా.. మచిలీపట్నం గోదాంలో బియ్యం మాయం కేసులో పోలీస్, పౌరసరఫరాల శాఖల్లో కదలిక వచ్చింది. వారం రోజులుగా అజ్ఞాతంలోకి మాజీ మంత్రి పేర్ని నాని కుటుంబ ఉంది. వారిపై పోలీసులు లుక్ అవుట్ నోటీసు జారీ చేశారు. సోమవారం సాయంత్రం అజ్ఞాతం నుంచి పేర్ని నాని బయటకొచ్చారు. ఇంకా పేర్ని నాని సతీమణి జయసుధ అజ్ఞాతం వీడలేదు. గోడౌన్లు ఆమె పేరుతో ఉండటంతో పోలీసులు కేసు నమోదు చేశారు. రేషన్ బియ్యం అమ్ముకున్న పేర్ని నాని అవినీతి కారణంగా ఆయన భార్య జయసుధకు తిప్పలు తప్పడం లేదు. మచిలీపట్నం జిల్లా కోర్టు, ఏపీ హైకోర్టుల్లో ముందస్తు బెయిల్ కోసం పేర్నినాని పిటీషన్లు దాఖలు చేశారు. కోర్టు నిర్ణయం వెలువడే వరకు అజ్ఞాతంలోనే భార్యను పేర్ని నాని ఉంచారు. నాలుగు బృందాలుగా ఏర్పడి గాలిస్తున్నప్పటికీ.. వారి ఆచూకీ కొనుగొనడంలో కృష్ణా పోలీసుల వైఫల్యం కొట్టొచ్చినట్లు కనపడుతోంది. కొంతమంది అధికారులు, టీడీపీ నేతలు పేర్ని నానికి సహకరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అయితే ఈ కేసును ఏపీ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది.

# మద్యం అమ్మకాలతో రూ.20వేల కోట్ల ఆదాయం

## తెలంగాణలో ఎనిమిది నెలల్లో రికార్డు స్థాయి ఆదాయం

## అసెంబ్లీలో ప్రకటించిన ఎక్సైజ్ శాఖ

**హైదరాబాద్,**

తెలంగాణలో మద్యం విక్రయాలతో ప్రభుత్వ ఖజానాకు 8 నెలల్లో రూ.20,903.13 కోట్ల ఆదాయం సమకూరినట్లు అబ్కారీ శాఖ వెల్లడించింది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి నవంబరు వరకు ఎక్సైజ్ శాఖకు మద్యం అమ్మకాలపై రెవెన్యూ రూపేణా రూ.10,285.58 కోట్లు విలువ ఆధారిత పన్ను రూపంలో రూ.10,607.55 కోట్లు వచ్చినట్లు ఎక్సైజ్ శాఖ అసెంబ్లీలో ప్రకటించింది. తెలంగాణ శాసనసభలో బీఆర్ఎస్ సభ్యులు కేపీ వివేకానంద, హరీశ్ రావు, కౌశిక్ రెడ్డి, అనిల్ జాదవ్‌లు అడిగిన ప్రశ్నలకు అబ్కారీ శాఖ సమాధానం ఇచ్చింది. బెల్టు షాపులు ఎన్ని ఉన్నాయని సభ్యులు అడిగిన ప్రశ్నకు.. రాష్ట్రంలో బెల్ట్ షాపులకు సంబంధించి ఎలాంటి ప్రస్తావన లేదని ఎక్సైజ్ శాఖ ప్రకటించింది. అక్రమ మద్యం విక్రయాలను కట్టడి చేస్తున్నామని, ఎక్సైజ్ చట్టాల ప్రకారం ఎప్పటికప్పుడు అనధికారిక మద్యం విక్రయా లపై కేసులు నమోదు చేస్తున్నామని సభలో ప్రకటించింది. ఈ ఏడాది జనవరి నుంచి నవంబరు నాటికి అనధికారిక విక్రయాలపై 6,915 కేసులు నమోదు చేశామని వివరించారు. ఈ కేసుల్లో 6,728 మందిని అరెస్టు చేయడంతో పాటు 74,425 లీటర్ల మద్యం 353 వాహనాలను జప్తు చేసినట్లు వెల్లడించారు. మద్యపాన దుష్ప్రభావాలు, మత్తు పదార్థాల దుర్వినియోగంపై తెలంగాణలో 735 అవగాహన సదస్సులు నిర్వహించారు. అక్టోబర్ 16 నుంచి ఏపీలో ప్రైవేట్ మద్యం దుకాణాలు ప్రారంభం అయ్యాయి. అక్టోబర్ 16 నుంచి డిసెంబర్ 9 వరకు రూ.4,677 కోట్ల వ్యాపారం జరిగినట్లు లెక్కలు చెబుతున్నాయి. 55 రోజుల వ్యవధిలో 61.63 లక్షల కేసుల లిక్కర్, 19.33 లక్షల కేసుల బీర్లు విక్రయించినట్టు ఎక్సైజ్ శాఖ ప్రకటించింది. వైసీపీ హయాంలో ప్రభుత్వమే స్వయంగా మద్యం షాపులు నిర్వహించింది. అయితే కూటమి సర్కార్ ఆ విధానానికి స్వస్తి పలికింది. రెండేళ్ల పాటు అమల్లో ఉండే కొత్త మద్యం పాలసీని తీసుకొచ్చిన కూటమి ప్రభుత్వం...ప్రైవేట్ లిక్కర్ షాపులకు టెండర్లు పిలిచి 3,300 లిక్కర్ షాపులు ఏర్పాటు చేసింది.రాష్ట్ర వ్యాప్తంగా 3,300 లిక్కర్ దుకాణాల టెండర్ల రూపంలో ప్రభుత్వానికి దాదాపు రూ.2,000 కోట్ల ఆదాయం సమకూరింది. అక్టోబర్ 16వ తేదీ నుంచి నూతన మద్యం షాపులు ప్రారంభం అయ్యాయి. అయితే నిబంధనల ప్రకారం షాపులు పాడుకున్న యజమానులకు 20 శాతం కమిషన్ ఇవ్వాలి. అయితే ఇంకా పాత మద్యమే విక్రయిస్తున్నట్లు చెబుతున్న ఎక్సైజ్ శాఖ...కమిషన్ తక్కువగా ఇస్తుంది. ఇప్పటికైనా 20 శాతం కమిషన్ ఇవ్వాలని మద్యం షాపుల యజమానుల నుంచి ఒత్తిడి వస్తుంది. 20 శాతం కమిషన్ ఇవ్వకుంటే నష్టాలు వస్తాయని మద్యం దుకాణాలు యజమానులు చెబుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వైన్ షాపులు, బార్లలో కలిపి అక్టోబర్ 16వ తేదీ నుంచి డిసెంబర్ 9వ తేదీ వరకు రూ.4,677 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి సమకూరింది. రానున్న రోజుల్లో లిక్కర్ సేల్స్ మరింత పెరిగే అవకాశం ఉంది. క్రిస్టమస్, సంక్రాంతి సీజన్ కావడంతో లిక్కర్ సేల్స్ మరింత పెరుగుతాయని అంచనా వేస్తున్నారు.

# తుఫాన్ బీభత్సానికి మాయట్ అతలాకుతలం

## ఆదుకునేందుకు సిద్ధమని ప్రధాని మోడీ ప్రకటన

**న్యూఢిల్లీ,**

తుపాను ధాటికి ఫ్రాన్స్‌కు చెందిన ఓవర్సీస్ ప్రాంతమైన మాయోట్ దీవులు అతలాకుతలమయ్యాయి. దీనిపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ విపత్కర సమయంలో ఫ్రాన్స్‌కు భారత్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అవసరమైన మేర సాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈమేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. తన ఆలోచనలన్నీ బాధిత కుటుంబాలపైనే ఉన్నాయని అన్నారు. అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ సారథ్యంలో ఈ విషాదాన్ని ఫ్రాన్స్ అధిగమిస్తుందని ఆశిస్తున్నట్టు చెప్పారు. ఆఫ్రికాఖండంలోని మొజాంబిక్ ఛానల్‌లో ఈ దీవులుంటాయి. హిందూ మహాసముద్రంలోని మయోట్ దీవుల్లో చిడో తుపాను సోమవారం బీభత్సం సృష్టించింది. తుపాను దాటికి దీవి మొత్తం చిగురుటాకులా వణికిపోయింది. గడిచిన వందేళ్లలో ఈ స్థాయిలో తుపాను రావడం ఇదే తొలిసారి. తుపాను తీవ్రత తెలుసుకున్న ఫ్రాన్స్ ఆగమేఘాల మీద సహాయక చర్యలు ముమ్మరం చేసింది. అక్కడున్న వారిని రక్షించేందుకు నౌకలను, మిలటరీ హెలికాప్టర్లను రంగంలోకి దింపింది. మీడియా నివేదికల ప్రకారం మరణాలు వేల సంఖ్యలోనే ఉండొచ్చని అధికారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

# ప్రతి రోగికి సేవ చేయడమే లక్ష్యం కావాలి







## ఆరోగ్య భారత్ నిర్మాణంలో వైద్యులు భాగస్వామ్యం అవ్వాలి

## ఎయిమ్స్ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ముర్మ పిలుపు

**మంగళగిరి,**

ప్రతీ రోగికీ సేవలందించాలని, ప్రతీ డాక్టర్ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. మంగళగిరి ఎయిమ్స్ మొదటి స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి చేతుల మీదుగా ఎంబీబీఎస్ విద్యార్థులు డిగ్రీ పట్టాలు అందుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మాట్లాడుతూ 'యువ వైద్యులుగా మీరందరూ అత్యుత్తమ సేవలందించాలి. ఇప్పుడు డాక్టర్లు అయిన వారిలో 2/3 వంతు మహిళా డాక్టర్లు ఉన్నారు. మన భారత మహిళలు, యువతులు అన్ని రంగాలలో ఉన్నతి సాధించాలి. ఎయిమ్స్ మొదటి బ్యాచ్ గా మీరందరూ గుర్తుంటారు. దేశ ప్రజలందరూ ఆరోగ్యవంతులుగా ఉండాలి. పూర్తి ఆరోగ్యంపై అందరూ దృష్టి పెట్టాలి. ప్రతీరోజూ ఆరోగ్యకరమైన వాతావరణం ఉండేలా చూసుకోవాలి. యోగాసనాలు, ప్రాణాయామాలు.. ఆరోగ్యంగా ఉండటానికి దోహదపడతాయి. సమయం, పరిస్థితులను బట్టి ప్రతీ మనిషి జీవనశైలి ఉండాలని అన్నారు. 'మెడికల్ టెక్నాలజీ ఎడ్యుకేషన్ తో అందరికీ ఉపయోగపడే సేవలు వైద్యులు అందించాలి. ఆయుష్మాన్ భారత్ ద్వారా దేశ ప్రజలకు ఆరోగ్య సేవలు తేలిగ్గా అందించడమే ధ్యేయం. ప్రపంచ పటంలో భారతదేశం మెడికల్ సేవలలో అందుబాటులో ఉండే దేశంగా నిలవటానికి మన డాక్టర్ల సేవలు మరువలేనివి. ప్రతి రోగికీ సేవలందించాలన్నారు. ప్రతి డాక్టర్ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలి. యువ డాక్టర్లు సేవ చేయడానికే ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నా. ఆరోగ్యకరమైన, అభివృద్ధి సాధించే భారతదేశం మనందరికి కావాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. మంగళగిరి ఎయిమ్స్‌కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభవార్త చెప్పారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కలిసి మంగళగిరి ఎయిమ్స్ మొదటి స్నాతకోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఎయిమ్స్ మంగళగిరికి 10 ఎకరాల భూమి ఇస్తాము. దేశంలో ఏ ఎయిమ్స్ కు కూడా ఇలాంటి భూమి లేదు. అమరావతి భారతదేశపు భవిష్యత్ సిటీ. మంగళగిరి ఎయిమ్స్ భారతదేశంలోనే నంబర్ 1 అవుతుందని నా నమ్మకం. 960 బెడ్లతో, రూ.1618 కోట్లు ఖర్చుతో సిద్ధమైన ఆసుపత్రి.. మంగళగిరి ఎయిమ్స్ సొంతం' అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు ద్రౌపది ముర్మును ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఒక ఆదివాసీ కుటుంబం నుంచి వచ్చి రాష్ట్రపతి కావడం ఆవిడ సాధించిన విజయంగా ఆయన పేర్కొన్నారు. కష్టపడితే ఈ ప్రపంచంలో సాధించలేనిది ఏదీలేదు అనడానికి ఆమె జీవితం ఒక ఉదాహరణ అన్నారు. ఈ కార్యక్రకమంలో పాల్గొన్న విద్యార్థులను చూసి.. 'అవకాశం ఉంటే నాకు ఇక్కడ చదువుకోవాలని ఉంది' అంటూ ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్తులో ఎయిమ్స్ మంగళగిరికి ఎలాంటి మౌలిక సదుపాయాల లోటు ఉండనివ్వం. కొలనుకొండ లో రీసెర్చ్ సెంటర్, ఐఐటీతో అనుసంధానించాలనుకుంటున్నామన్నారు. మెడికల్ అనేది ఇప్పుడు మెడ్ టెక్ గా మారిపోయిందని చంద్రబాబు అన్నారు. అంతకుముందు మంగళగిరి ఎయిమ్స్‌లో నిర్వహించనున్న స్నాతకోత్సవ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విచ్చేశారు. విజయవాడ గన్నవరం ఎయిర్‌పోర్టుకు విచ్చేసిన రాష్ట్రపతికి కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు మర్యాదపూర్వకంగా పుష్పగుచ్చం అందజేసి సాదర స్వాగతం పలికారు.

# తెలంగాణలో అధికంగా చలి తీవ్రత

## ఆదిలాబాద్ లో కనిష్ఠంగా 6.2 డిగ్రీల ఉష్ణోగ్రత

## మరో రెండు రోజుల పాటు శీతల గాలులు వీచే అవకాశం

**హైదరాబాద్,**

తెలుగు రాష్ట్రాలపై చలి పంజా విసురుతోంది. ఉత్తరాది నుంచి వీస్తున్న శీతల గాలులతో ఏపీ, తెలంగాణలో ఉష్ణోగ్రతలు కనిష్ఠానికి పడిపోయాయి. తెలంగాణలో మరో రెండు రోజుల పాటు పలు జిల్లాల్లో శీతల గాలులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీలు తక్కువగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. తెలంగాణలోని ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో శీతల గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది.నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో...ఎల్లుండి తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పలు ప్రాంతాల్లో కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. అల్పపీడనం రానున్న 2 రోజుల్లో మరింత బలపడి పశ్చిమ-వాయువ్య దిశగా తమిళనాడు తీరం వైపు కదిలే అవకాశం ఉందని వాతావరణ అధికారులు తెలిపారు. హైదరాబాద్ లో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఉదయం వేళల్లో పొగమంచు ఉండే అవకాశం ఉందని పేర్కొంది. ఉపరితల ఈశాన్య దిశలో చలిగాలులు గంటకు 2-6 కి.మీ వేగంతో వీచే అవకాశం ఉందని తెలిపింది. హైదరాబాద్ లో ఇవాళ గరిష్ఠ ఉష్ణోగ్రత 29.6 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 11.9 డిగ్రీల సెల్సియస్ నమోదు అయినట్లు వాతావరణ అధికారులు తెలిపారు. గాలిలో తేమ 65 శాతంగా పేర్కొన్నారు. తెలంగాణలో చలి తీవ్రత అధికంగా ఉంది. ఆదిలాబాద్ లో కనిష్ఠంగా 6.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు అయిందని వాతావరణ కేంద్రం తెలిపింది. పటాన్ చెరులో 7 డిగ్రీలు, మెదక్ లో 7.5, రాజేంద్ర నగర్ లో 8.5 కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని వాతావరణ శాఖ తెలిపింది. అనుబంధ ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 5.8 కి.మీ ఎత్తు వరకు విస్తరించి ఉందని పేర్కొంది. అల్పపీడనం రానున్న రెండు రోజులలో బలపడి పశ్చిమ-వాయువ్య దిశగా తమిళనాడు తీరం వైపు కదిలే అవకాశముందని తెలిపింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రాగల మూడు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొంది. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు లోయలో సోమవారం 3.8 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. జి మాడుగులలో 4.1 డిగ్రీలు, డుంబ్రిగూడలో 7.3 డిగ్రీలు, చింతపల్లి, ముంచంగిపుట్టులో 8.1డిగ్రీలు, హుకుంపేటలో 8.8 డిగ్రీలు, పెదబయలులో 9.0, అనంతగిరిలో 9. 4, కళింగపట్నంలో 13.2 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత నమోదైంది. ఈ ఏడాది తొలిసారి సోమవారం ఏజెన్సీలో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. చలి తీవ్రతకు గిరిజనులు వణుకుతున్నారు. పగటి పూట కూడా వాహనాలను లైట్లు వేసుకుని ప్రయాణించాల్సి వస్తోంది. అల్పపీడనం ప్రభావంతో బుధవారం నుంచి చలి స్వల్పంగా తగ్గుతుందని వాతావరణ శాఖ తెలిపింది. ఏజెన్సీ ప్రాంతాలలో చలి వణికిస్తోంది. ఉష్ణోగ్రతలు రోజురోజుకు పడిపోతున్నాయి. అల్లూరి సీతారామ రాజు జిల్లాలోని 16 ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 10 డిగ్రీలలోపే నమోదయ్యాయి. అరకులో 3.8, డుంబ్రిగుడలో 6, గూడెం కొత్తవీధిలో 7.9. హుకుంపేటలో 7.8 డిగ్రీలు నమోదయ్యాయి. పార్వతీపురం మన్యం, విజయనగరం, శ్రీకాకుళం, కర్నూలు, శ్రీసత్యసాయి, అనకాపల్లి, అనంతపురం, నంద్యాల, చిత్తూరు, ఎన్టీఆర్, ప్రకాశం, పల్నాడు, అన్నమయ్య, ఏలూరు. జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 15 డిగ్రీలకంటే తగ్గాయి. తెలంగాణ, కర్ణాటక, ఒడిశా, చత్తీస్ గఢ్ రాష్ట్రాల సరిహద్దులోని అన్ని జిల్లాల్లో మంగళ వారం చలి తీవ్రత కొనసాగుతుందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. బంగాళఖాతంలో అల్పపీడన ప్రభావంతో మూడు రోజుల తర్వాత వాతావరణం కొంత మార్పు ఉంటుందని అంచనా వేస్తున్నారు.

# విద్యార్థులను స్థానికులుగా పరిగణించాలి

## జీవో 140ని సవరించాలి

## ఎంబీబీఎస్?, బీడీఎస్?

## విద్యార్థులకు హైకోర్టులో ఊరట

## రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ

హైదరాబాద్,

తెలంగాణ రాష్ట్ర ఎంబీబీఎస్?, బీడీఎస్? విద్యార్థులకు హైకోర్టు బిగ్? రిలీఫ్?ను కల్పించింది. ఇతర రాష్ట్రాల్లో ఉన్నతమైన వైద్యవిద్య కోసం వెళ్లి చదువునభ్యసించిన తెలంగాణ విద్యార్థులను స్థానికులుగా పరిగణించాలని ధర్మాసనం పేర్కొంది. ఈ నేపథ్యంలో జీవో 140ని సవరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ ఏడాది ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్ల కోసం అప్లై చేసుకునే విద్యార్థులలో ఇంటర్ చదువుకు ముందు వరుసగా నాలుగేళ్లు తెలంగాణ రాష్ట్రంలో చదివిన వారినే స్థానికులుగా పరిగణించేలా ప్రభుత్వం జీవో నెంబర్? 33ను జారీ చేసింది. దీనిపై కొందరు బాధితులు అప్పుడే హైకోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన ధర్మాసనం స్థానికతకు సంబంధించిన రూల్స్? అండ్? రెగ్యులేషన్స్?ను కొత్తగా రూపొందించాలని న్యాయస్థానం ప్రభుత్వాన్ని ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో అత్యున్నత ధర్మాసనమైన సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో విచారణ జరిపిన సుప్రీంకోర్టు గతంలో జరిగిన కౌన్సెలింగ్ ప్రక్రియకు అనుమతించింది. కోర్టులో పిటిషన్? వేసిన 135 మంది వైద్య విద్యార్థులకు కౌన్సెలింగ్‌లో పాల్గొనేందుకు అవకాశం కల్పించాలని ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఉత్తర్వులను కూడా పరిగణనలోకి తీసుకోవాలంది. సుప్రీంకోర్టు తీర్పుపై ప్రభుత్వం న్యాయశాఖ సమీక్ష చేసింది. న్యాయస్థానం సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆ విద్యార్థులను కౌన్సెలింగ్‌కు అనుమతించింది. కోర్టును ఆశ్రయించిన 135 మంది విద్యార్థుల మెరిట్ జాబితాను ప్రత్యేకంగా మరోసారి విడుదల చేసింది.తెలంగాణలో ప్రస్తుతం 34 ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో 4,090 ఎంబీబీఎస్ సీట్లు ఉన్నాయి. వాటిలో 15 శాతం సీట్లు ఆలిండియా కోటా కింద భర్తీ అవుతున్నాయి. మిగిలిన సీట్లు తెలంగాణ రాష్ట్ర విద్యార్థులకే కౌన్సెలింగ్‌లో అందుబాటులో ఉంటాయి. వీటికి అదనంగా ప్రైవేటు కళాశాలల్లో మరో 4,810 సీట్లు ఉన్నాయి. వీటిలో సగం కన్వీనర్ కోటా కింద భర్తీ అవుతాయి. మిగిలినవి బీ, సీ కేటగిరీ సీట్లుగా అందుబాటులో ఉన్నాయి.

## జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షునికి సన్మానం



**మహాదేవపూర్ /ప్రజాసంగ్రామం (డిసెంబర్ 17):**

ఇటీవల జరిగిన తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా గెలుపొందిన బట్టు కర్ణాకర్ ని మంగళవారం భూపాలపల్లి లో మర్యాదపూర్వకంగా కలిసి సాల్వతో సత్కరించి,శుభాకాంక్షలు తెలియచేసిన మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ ప్రధానకార్యదర్శి జాడి శివరామకృష్ణ.వీరి వెంటకాంగ్రెస్ నాయకులు దుర్గ ప్రసాద్ ఉన్నారు.


## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై సోషల్ ఆడిట్..ఇంచార్జ్ ఎంపీడీవో లావణ్య



**హుజూర్‌నగర్,డిసెంబర్ 17(ప్రజా సంగ్రామం)**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై హుజూర్ నగర్ ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఉదయం 10 గంటలకు సోషల్ ఆడిట్ కార్యక్రమంలో భాగంగా ప్రజా వేదిక నిర్వహించబడుతుందని ఇన్చార్జ్ ఎంపీడీవో లావణ్య తెలిపారు.ఏప్రిల్1 2023 నుండి మార్చి 31 2024 వరకు గ్రామాల్లో జరిగిన ఉపాధి హామీ పనులపై తనిఖీ బృందాలు తనిఖీలు నిర్వహించి,డిసెంబర్ 18వ తేదీన తుది నివేదికను ప్రజా వేదికలో అందుబాటులో ఉంచుతారని తెలిపారు.కావున అధికారులు ఉపాధి హామీ కూలీలు సకాలంలో హాజరు కావలసిందిగా కోరారు.

## నేడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్



**మహాదేవపూర్ /ప్రజాసంగ్రామం(డిసెంబర్ 17):**

మహాదేవపూర్ మండలకేంద్రంలో ఉదయం 11:00గంటలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ సమావేశంకలదని కాంగ్రెస్ పార్టీ మహాదేవపూర్ మండలఅధ్యక్షులు ఎం.డీ. అక్బర్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రెస్ మీట్ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అన్ని అనుబంధసంఘాల నాయకులు, సీనియర్ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, ఎస్సి,ఎస్టీ, బీసీ, మైనారిటీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబసభ్యులు, ప్రతిఒక్కరు పాల్గొనాలని ప్రకటనలో కోరారు.

## ఎక్సైజ్ వాహనాల వేలం

**హుజూర్‌నగర్,డిసెంబర్ 17(ప్రజా సంగ్రామం)**

హుజూర్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పలు కేసు లలో సీజ్ చేయబడిన 15 వాహనాలకు డిసెంబర్ 19 వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు వేలం నిర్వహించబడుతుందని ఎక్సైజ్ జిన్నా నాగార్జున రెడ్డి తెలిపారు.ఈ వాహనాల వేలం హుజూర్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ నందు జిల్లా ఎక్సైజ్ అధికారి ఆర్.లక్ష్మా నాయక్ ఆద్వర్యంలో వేలం నిర్వహించబడుతుందని అన్నారు.వాహనాల వేలంలో పాల్గొనే వారు,డిసెంబర్ 19వ తేదీ ఉదయం 9 గంటల నుండి స్టేషన్ నందు ముందస్తుగా డిపాజిట్ రుసుము చెల్లించి పాల్గొనాలని తెలిపారు.

## సమస్యలు పరిష్కరించాలని మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల నిరసన

**పెన్ పహాడ్ డిసెంబర్ 17 ప్రజా సంగ్రామం:**




మండల పరిధిలోని అనాజిపురం ఆదర్శ పాఠశాలలో విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయులు తమ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా పీఎంటిఏ- టీఎస్ సంఘం ఇచ్చిన పిలుపుమేరకు గత నాలుగు రోజులుగా భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి చేపట్టిన నిరసనలో భాగంగా మంగళవారం పాఠశాల ఎదుట నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు గుండ గాని రాజయ్య గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గుర్రాల సోమయ్యలు మాట్లాడుతూ నోషన్ సర్వీస్ వేరియేషన్ తీసివేయాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులను విద్యాశాఖలో విలీనం చేసి, జీరో వన్ జీరో పద్ధతిలో వేతనాలు అందించాలని, విధులు నిర్వహిస్తూ మృతి చెందిన ఉపాధ్యాయుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకం కింద ఉద్యోగాలు కల్పించాలని గత 13 సంవత్సరాలుగా విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయులకు ప్రమోషన్లు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు తమ సమస్యలు సానుకూలంగా పరిష్కరించే వరకు రాష్ట్ర, జిల్లా వ్యాప్తంగా నిరసనలు తెలియజేస్తూనే ఉంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు కోడి లింగయ్య, గురు చరణ్, వీరారెడ్డి ,సంపత్ కుమార్, జయంతి, శైలజ, లింగయ్య, లక్ష్మీనారాయణ, చేను వాసు, సూర్యం గౌడ్, లింగయ్య, కిరణ్ దేశ్ పాండే, కౌసూర్ అంజు, సైదులు, ప్రమోద, రమాదేవి, ఖాదర్ ఉన్నేసా పాల్గొన్నారు...

## కలకోవగ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు 2024 ల ఫైనల్ పోలింగ్ స్టేషన్,ల జాబితావివరాలు..గ్రామపంచాయతీకార్యదర్శి దొంగరి సైదులు"

మునగాల ప్రజాసంగ్రామం: డిసెంబర్ 17





మునగాల: మండలపరిధిలోని కలకోవ గ్రామంలో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సెక్రెటరీ దొంగరి సైదులు, గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు 2024లో భాగంగా కలకోవా గ్రామంలో 10 వార్డులకు గాను గ్రామపంచాయతీలకు ఫైనల్ పోలింగ్ స్టేషన్, తుదిజాబితాను స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్యదర్శి దొంగరి సైదులు, నోటీస్ బోర్డ్ పై ఆవిష్కరించడం జరిగింది, ఈ సందర్భంగా పంచాయితీ సెక్రెటరీ దొంగరిసైదులు మాట్లాడుతూ, గ్రామంలోని 10 వార్డుల గాను కేటాయించినటువంటి పోలింగ్ కేంద్రాలను అన్ని గ్రామపంచాయతీలలో గౌరవ జిల్లా కలెక్టర్ గారి ఆమోదంతో ఈరోజు అనగా తేదీ17.12.2024, నా గ్రామపంచాయతీ,లో నోటీసు బోర్డులపై ప్రకటించడంజరిగిందని తెలిపారు.గ్రామప్రజలందరూ గ్రామపంచాయతీలలో పోలింగ్ స్టేషన్ వివరాలను పరిశీలించగలరనిఈసందర్భంగా వారుతెలిపారు.

# గ్రామపంచాయతీ కార్మికుల ముందస్తు అరెస్ట్

**పెన్ పహాడ్ డిసెంబర్ 17 ప్రజా సంగ్రామం:**




గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి మంగళవారం హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జేఏసీ తలపెట్టిన మహా ధర్నా విజయవంతం చేయడానికి వెళు తున్న గ్రామపంచాయతీ కార్మికులను మండల కేంద్రంలో ప్రభుత్వ ఉత్తర్వు మేరకు పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్, వర్కర్స్ సంఘం జిల్లా అధ్యక్షుడు దనియాకుల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధాలతో కార్మికులను ఆపలేరని ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, రెండవ పిఆర్సి లో గ్రామపంచాయతీ కార్మికులను కలపాలని, జీవో నెంబర్ 60 ప్రకారం కేటగిరి వారిగా వేతనాలు చెల్లించాలని, వెంటనే పర్మినెంట్ చేయాలని బకాయిలను అందించి ప్రభుత్వమే వేతనాలు చెల్లించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అరెస్టైనవారిలో చిలివేరి సైదులు,వగ్గు మట్టయ్య, కట్టోజు శ్రావణ్,ఒగ్గు రమణ,ఒగ్గు నరేష్, ఒగ్గు నిరాజ, యడవెల్లి ఎల్లమ్మ, తదితరులు ఉన్నారు...

## గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు 2024 గ్రామపంచాయతీ ల ఫైనల్ పోలింగ్ స్టేషన్,ల జాబితా ఆవిష్కరణ..ఎంపీడీవో కె రమేష్ దీన్ దయాల్

**మునగాల ప్రజాసంగ్రామం: డిసెంబర్ 17**



మునగాల: మండలకేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు 2024లో భాగంగా మునగాల మండలంలోని 22 గ్రామపంచాయతీలకు ఫైనల్ పోలింగ్ స్టేషన్లో తుదిజాబితాను స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో మండలపరిషత్ అభివృద్ధిఅధికారి కె రమేష్ దీన్ దయాల్, మరియు మండల ఎం.పీ. ఓ.దారా శ్రీనివాస్, ఆవిష్కరించడం జరిగింది, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ మాట్లాడుతూ, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో గౌరవ జిల్లా కలెక్టర్ గారి ఆమోదంతో ఈరోజు అనగా తేదీ17.12.2024, నా అన్ని గ్రామపంచాయతీలలో నోటీసు బోర్డులపై ప్రకటించడం జరిగిందని తెలిపారు. వివిధ గ్రామాల ప్రజలందరూ మీ మీ గ్రామపంచాయతీలలో పరిశీలించగలరని ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల కార్యదర్శిలు మరియు ఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాగ్మా హెచ్ డిఐ జనరల్ ఇన్సూరెన్స్ తో మహీంద్రా ఫైనాన్స్ భాగస్వామ్యం

**హైదరాబాద్, డిసెంబర్ 17 (ప్రజా సంగ్రామం) :**

భారతదేశ జనరల్ ఇన్సూరెన్స్ రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న సంస్థ అయిన మాగ్మా హెచ్ డిఐ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ, దేశంలోని ప్రముఖ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలలో ఒకటైన మహీంద్రా ఫైనాన్స్ మధ్య కార్పొరేట్ ఏజెన్సీ ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా, మాగ్మా హెచ్ డిఐ మహీంద్రా ఫైనాన్స్ వినియోగదారులకు మోటార్, నాన్-మోటార్ విభాగాల్లో అనుకూలీకరించిన ఇన్సూరెన్స్ ఉత్పత్తుల ప్యాకేజీని అందిస్తుంది. ఈ




ఒప్పంద సంతక కార్యక్రమంలో మహీంద్రా ఫైనాన్స్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ రాహుల్ రిబెల్లో, మాగ్మా హెచ్ డిఐ జనరల్ ఇన్సూరెన్స్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ రాజీవ్ కుమారస్వామి సహ ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# బాధితులకు ఆర్థిక సహాయం అందించిన కలెక్టర్





## జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్...



## పదివేల రూపాయల తక్షణ సహాయం....నిత్యవసర సరుకులు....దుస్తులు ఇందిరమ్మ ఇండ్లు మంజూరి....

**పెన్ పహాడ్ డిసెంబర్ 17 ప్రజా సంగ్రామం:**


దోసపహాడ్ ఆవాస గ్రామం జంగాలపడిగాలో షార్ట్ సర్క్యూట్ వల్ల నాలుగు పూరి గుడిసెలు పూర్తిగా కాలిపోయిన సంఘటన విధితమే బాధితులకు మంగళవారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ నాలుగు కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు కలెక్టరేట్లోని తన చాంబర్ లో ప్రతి కుటుంబానికి పదివేల రూపాయల తక్షణ ఆర్థిక సహాయాన్ని అందించి, నిత్యవసర సరుకులను దుస్తులను పంపిణీ చేశారు మొదటి విడత ఇందిరమ్మండ్ల మంజూరులో వారికి ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు పూరి గుడిసెలు కాలిపోయి కుటుంబాలు సర్వం కోల్పోయిన కడమంచి సాయమ్మ , కడమంచి గంగమ్మ, పర్వతం ధనమ్మ, పర్వతం లక్ష్మమ్మ లకు ఈ సహాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లాలు నాయక్ ,మండల ఆర్ ఐ రంజిత్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ సతీష్, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు....



www.Praja Sangramam.com
ప్రజా సంగ్రామం
ప్రజల కోసం - ప్రతి అక్షరం
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : ప్రసాద్ సగరపు







# జనవరిలో షురూ

మహేశ్‌బాబు, రాజమౌళి సినిమా అప్‌డేట్ కోసం దేశవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానులంతా ఆతృతతో ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ఎప్పుడు మొదలవుతుంది? అనే విషయంపై ఇప్పటివరకూ రకరకాల వార్తలొచ్చాయి. అయితే.. వాటిలో నిజానిజాలు వెతుక్కోవాల్సిన పరిస్థితి. తాజాగా ఈ సినిమా షూటింగ్ ప్రారంభానికి సంబంధించి విశ్వసనీయ సమాచారం అందింది. సంక్రాంతి తర్వాత ఈ సినిమా షూటింగ్‌కు రాజమౌళి కొబ్బరికాయ కొట్టనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లన్నీ కూడా పూర్తయ్యాయని తెలిసింది. హైదరాబాద్ రామోజీ ఫిల్మ్‌సిటీతోపాటు, నగర శివార్లలో కొన్ని భారీ సెట్లను కూడా రూపొందించారు. తొలి షెడ్యూల్ వాటిలోనే జరుగుతుందట. సంక్రాంతి తర్వాత షూటింగ్ మొదలుపెట్టి, ఏప్రిల్ వరకూ చిత్రీకరణ జరపుతారని సమాచారం. తర్వాతి షెడ్యూల్ విదేశాలలో ఉంటుందట. ఈ సినిమా అధికారిక ప్రకటనకు సంబంధించిన గ్లింప్స్ ఇప్పటికే సిద్ధమైందని, త్వరలో ఇతర నటీనటుల్ని కూడా పరిచయం చేసే అవకాశం ఉందని చిత్రబృందం చెబుతున్నది. అనవాయితీ ప్రకారం త్వరలోనే ఓ ప్రెస్‌మీట్‌ను కూడా రాజమౌళి పెట్టనున్నారట. వెయ్యికోట్ల బడ్జెట్‌తో రెండు భాగాలుగా ఈ సినిమాను నిర్మాత కె.ఎల్.నారాయణ నిర్మిస్తున్నారు.



# వంపు సొంపులతో కుర్రాళ్లకు వల వేస్తున్న నోరా ఫతేహి



# స్పిరిట్‌లో మృణాల్?

అరంగేట్రం చేసిన అనతికాలంలోనే తెలుగులో మంచి గుర్తింపును సంపాదించుకుంది మరాఠీ భామ మృణల్ ఠాకూర్. సీతారామం, హాయ్ నాన్న చిత్రాల్లో ఈ భామ అభినయానికి ప్రశంసలు లభించాయి. ప్రస్తుతం మృణాల్ ఠాకూర్ హిందీ సినిమాలపై ఎక్కువ దృష్టి పెట్టింది. అక్కడ నాలుగు ప్రాజెక్ట్స్‌లో నటిస్తూ బిజీగా ఉంది. తాజా సమాచారం ప్రకారం ఈ భామ తెలుగులో బంపరాఫర్‌ను దక్కించుకున్నట్లు తెలిసింది. ప్రభాస్ 'స్పిరిట్' చిత్రంలో ఆమె కథానాయికగా నటించనున్నట్లు వార్తలొస్తున్నాయి. సందీప్‌రెడ్డి వంగా డైరెక్ట్ చేయబోతున్న 'స్పిరిట్' మూవీ ఇప్పటికే పాన్ ఇండియా స్థాయిలో ఆసక్తిని రేకెత్తిస్తున్నది. 'యానిమల్' వంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో రాబోతున్న ఈ సినిమా ఇదే కావడంతో భారీ అంచనాలేర్పడ్డాయి. ప్రస్తుతం ఈ సినిమా ప్రీప్రొడక్షన్ దశలో ఉంది.

# స్వల్పంగా గాయపడ్డ ప్రభాస్

అగ్రకథానాయకుడు ప్రభాస్ స్వల్పంగా గాయపడ్డారు. సినిమా షూటింగ్‌లో భాగంగా ఆయన కాలికి గాయమైనట్టు తెలుస్తున్నది. ప్రస్తుతం ఆయన డాక్టర్ల సలహా మేరకు విశ్రాంతి తీసుకుంటున్నారు. ప్రభాస్ కథానాయకుడిగా ఈ ఏడాది విడుదలైన బ్లాక్‌బస్టర్ 'కల్కి 2898ఏడీ' సినిమా.. వచ్చే ఏడాది జనవరి 3న జపాన్‌లో విడుదల కానుంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో ఆయన పాల్గొనాల్సివుంది. కానీ అనుకోకుండా ఆయన గాయపడటంతో జపాన్‌లో జరిగే కార్యక్రమానికి హాజరు కాలేకపోతున్నారు. ఈ విషయాన్ని తన సోషల్‌మీడియా ద్వారా అభిమానులకు తెలియజేస్తూ ఓ పోస్ట్ పెట్టారు. 'నాపై మీరు చూపిస్తున్న ప్రేమాభిమానానికి ధన్యవాదాలు. మూవీ షూటింగ్‌లో కాలికి గాయం అయ్యింది. అందుకే జపాన్లో జరిగే కార్యక్రమానికి రాలేకపోతున్నాను.





# బీచ్ హత్యల వెనక..

వెన్నెల కిషోర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్'. రైటర్ మోహన్ దర్శకుడు. వెన్నెపూస రమణా రెడ్డి నిర్మాత. ఈ నెల 25న విడుదలకానుంది. సోమవారం ట్రైలర్‌ను విడుదల చేశారు. మేరీ అనే యువతి హత్య సంచలనంగా మారుతుంది. ఆ తర్వాత బీచ్‌లో వరుసగా హత్యలు జరుగుతుంటాయి. వీటిని ఛేదించడంలో పోలీసులు విఫలమవడంతో శ్రీకాకుళం షెర్లాక్‌హోమ్స్ అనే ప్రైవేట్ డిటెక్టివ్‌కు బాధ్యతలను అప్పగిస్తారు.గ్రామంలోని ప్రేమజంట సహాయంతో అతను హత్యా రహస్యాలను ఎలా బయటపెట్టాడనే అంశాలతో ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా మారింది. కేసును ఛేదించే క్రమంలో వెన్నెల కిషోర్ కనబరచిన తెలివితేటలు, సెన్సాఫ్ హ్యూమర్ ఆకట్టుకునేలా ఉన్నాయి. నిర్మాత వంశీ నందిపాటి ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు.అనన్య నాగళ్ల, సీయా గౌతమ్, స్నేహగుప్తా, రవితేజ మహద్యం, బాహుబలి ప్రభాకర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: సునీల్‌కశ్యప్, నిర్మాణ సంస్థ: శ్రీ గణపతి సినిమాస్, రచన-దర్శకత్వం: రైటర్ మోహన్.

# కష్టానికి తగిన ప్రతిఫలం దక్కింది

వేదిక ప్రధాన పాత్ర పోషించిన సస్పెన్స్ థ్రిల్లర్ 'ఫియర్'. డా.హరిత గోగినేని దర్శకత్వంలో డా.వంకి పెంచలయ్య, ఏఆర్ అభి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 14న విడుదలైంది. ఈ సందర్భంగా ఈ సినిమా సక్సెస్‌మీట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. 'ఇది హారర్‌తో కూడుకున్న సైకలాజికల్ సస్పెన్స్ థ్రిల్లర్. సినిమాకు వస్తున్న స్పందన చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమాను 16రోజుల్లో పూర్తి చేశాం. సినిమా మొదలైన ఏడు నెలల్లో ఫస్ట్ కాపీ రెడీ చేశాం. ఆ తర్వాత ఇంటర్నేషనల్ అవార్డులకు ఐప్లై చేస్తే.. 39 ఫిల్మ్ ఫెస్టివల్స్‌లో 70కి పైగా అవార్డులొచ్చాయి. ఇంత తక్కువ సమయంలో ఇంత బాగా సినిమా చేయగలిగామంటే కారణం ఆర్టిస్టులు, టెక్నీషియన్సే.



# గ్రామ పంచాయతీ పోలింగ్ స్టేషన్ల తుది జాబితా విడుదల..ఎంపీడీవో లావణ్య



హుజూర్‌నగర్,డిసెంబర్ 17(ప్రజా సంగ్రామం)

హుజూర్ నగర్ మండల పరిధిలోని 11 గ్రామాలకు సంబందించిన గ్రామ పంచాయితీ ఎన్నికల పోలింగ్ స్టేషన్ల తుది జాబితాను మంగళవారం ఇన్చార్జ్ ఎంపీడీవో పి.లావణ్య విడుదల చేశారు.గ్రామాల వారీగా,వార్డుల వారీగా ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులకు మరియు సిబ్బందికి అందచేశారు.వీటన్నిటినీ గ్రామ పంచాయతీ కార్యాలలో ప్రదర్శించాలని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు,బి.యల్.ఓ.లు,క పాల్గొన్నారు.

# దివ్యాంగులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇవ్వాలి



హుజూర్‌నగర్,డిసెంబర్ 17(ప్రజా సంగ్రామం)

హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోనిరామస్వామి గట్టు వద్ద నిర్మిస్తున్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో దివ్యాంగులకు సముచితత స్థానం కల్పించాలని,దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు ఆకుల రాము ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం హుజూర్ నగర్ పట్టణంలోని కనకదుర్గ కళ్యాణ మండపం నందు పట్టణ వికలాంగుల సంక్షేమ సంఘం అత్యవసర సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దివ్యాంగుల సభ్యత్వ నమోదు ముమ్మరం చేసి,డిసెంబర్ 31న నూతన క్యాలెండర్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మన్యం వీరాంజ నేయులు,కార్యదర్శి ఖాదర్,పొనుగుపాటి లక్ష్మణరావు,ఇందిరాల పిచ్చయ్య,కాలం శ్రీనివాస్,బంటు పుల్లయ్య,అసోదు శ్రీను,కప్పల శ్రీను, రామాచారి,రూపా రాణి,ఆదిలక్ష్మి, తారాబీ బేగం పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వం వివక్ష



హుజూర్‌నగర్,డిసెంబర్ 17(ప్రజా సంగ్రామం)

గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేసి,మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ హైదరాబాదు వెళుతున్న కార్మికులను అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయమనిసిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్ అన్నారు.హుజూర్ నగర్ లో మంగళ వారం పోలీసులు అరెస్టు చేసిన సందర్భంగా వారు మాట్లాడుతూ అరెస్టులతో పోరాటాలు ఆగవని అన్నారు.రాష్ట్రంలో 12790 గ్రామ పంచాయతీలలో సుమారు 60 వేల మంది గ్రామపంచాయతీ ఉద్యోగులు కార్మికులు పనిచేస్తున్నారని ,గ్రామాల్లో పారిశుధ్యం, మంచినీటి సరఫరా వీధిలైట్లు,డంపింగ్ యార్డు,హరితహారం పల్లె ప్రకృతి వనాలు వైకుంఠధానాలు డ్రైవర్లు ఆఫీస్ నిర్వాహన తదితర పనుల్లో వివిధ కేటగిరిలో వారీగా పనులు చేస్తున్నారనితెలిపారు.కాబట్టిఅర్హులైన సిబ్బందికి ప్రమోషన్లు కల్పించి, కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో షేక్ అస్సాన్మియా,వెంకట్ రెడ్డి,శీను,వీరారెడ్డి, చంటి,నవీన్,సరిత పాల్గొన్నారు.

# చికిత్స పొందుతున్న నిరుపేద మహిళకు అండగా నిలిచిన జయశంకర్ ఫౌండేషన్

మహాదేవపూర్ /ప్రజాసంగ్రామం(డిసెంబర్ 17):



భూపాలపల్లి మండలం కమలాపూర్ గ్రామంలోని మంజునాయక్ తండాకీ చెందిన బానోత్ చందన భర్త:దేవేందర్ వీరికి ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు.వీరిది నిరుపేద కుటుంబం కావడంతో కొంత భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేసుకుంటున్నారు.అప్పులు తెచ్చి కౌలుకు వ్యవసాయం చేయడంతో నష్టం వచింది. తెచ్చిన అప్పులు పెరిగిపోయి, అప్పుల బాధ భరించలేక బానోత్ చందన గడ్డి మందుతాగింది చావుబ్రతుకుల మధ్య ఉన్న ఆమెను హాస్పత్రికి తీసుకెళ్లారు.వైద్యానికి డబ్బులు లేక వారికుటుంబం దాతల సహకారంకొరారు. ఈ విషయం తెలుసుకున్న మహాదేవపూర్ గ్రామానికి చెందిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి మంగళవారం బాధితుల ఇంటికి వెళ్లి వారి కుటుంబానికి 5000/- వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సాంబరాతి పోషన్న, ఫౌండేషన్ యూత్ ఇంచార్జ్ చింతకింది రాజు,ఫౌండేషన్ జిల్లా కన్వీనర్, బోనాల మధు తదితర సభ్యులు పాల్గొన్నారు.



# వ్యవసాయ విద్యార్థులకు గ్రామీణ కృషి అనుభవం (రావే) ఎంతో ముఖ్యం

పెన్ పహాడ్ డిసెంబర్ 17 ప్రజా సంగ్రామం:

గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమం (రావే) లో భాగంగా లయోలా అకాడమీ, హైదరాబాద్ కి చెందిన బియస్సి వ్యవసాయ డిగ్రీ కోర్సు విద్యార్థినిలు గ్రామీణ వ్యవసాయ విధానాలు స్థితిగతులను తెలుసుకొని గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ కార్యక్రమం ద్వారా అధ్యయనం చేసినట్లు కె.వి.కె శాస్త్రవేత్త డి ఆదర్శ్ తెలిపారు. మండలంలోని అనాజీపురం గ్రామంలో రైతు వేదికలో నిర్వహించిన గ్రామీణ అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొని పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ విద్యార్థినిలు గ్రామస్తులతో సంభాషించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి తెలుసుకొని వాటి పరిష్కార మార్గాలను గ్రామ పటం,వెన్ డయాగ్రమ్, పై చార్ట్, చిత్రాల రూపంలో ప్రదర్శించి గ్రామీణ రైతులకు అవగాహన కల్పించారు గ్రామం యొక్క వనరులను గ్రామ పటం ద్వారా చిత్రీకరించి మరియు గ్రామంలోని రైతుల వర్గీకరణ, జనాభా భౌగోళికప్రాంతం, నీటి వనరులు, వ్యవసాయ దిగుబడులు, చీడ పీడల నివారణకు ఆచరిస్తున్న యాజమాన్య పద్ధతులు మొదలగు విధానాల అంశాలపై, పై-చార్ట్ లో చిత్రీకరించి రైతులకు అవగాహనా కలిపించారు. రైతులు ఎక్కువగా ఒకే పంట పండిస్తున్నారని దాని ద్వారా భూసారం తగ్గి, పంట చీడపీడలు ఎక్కువగా పెరిగి దిగుబడులు తగ్గుతున్నాయని తెలుపుతూ పంట మార్పిడి విధానాన్ని పాటించి దిగుబడులను పొందవచ్చు అన్నారు. రైతులు ఒకే పంట కాకుండా సమగ్ర వ్యవసాయం చేస్తూ సరియైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే మంచిదిగుబడులు పొందవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు హనుమయ్య, లింగయ్య, నాగేంద్ర, పూర్ణ రెడ్డి, రామయ్య, నాగి రెడ్డి, మరియమ్మ, సరిత, నాగమ్మ, కలమ్మ, వ్యవసాయ విద్యార్థినిలు మనీషా, శ్రీ విద్యా, దివ్య, దుర్గ, పూజిత, రిక్కు ఉపాధ్యాయ్ పాల్గొన్నారు...



# రైతులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

## అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించిన బిఆర్ఎస్ శ్రేణులు

హుజూర్‌నగర్,డిసెంబర్ 17(ప్రజా సంగ్రామం)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజవర్గం కొడంగల్లో తన అల్లుడు ఏర్పాటు చేసే ఫార్మా కంపెనీ కోసం లగచర్ల గిరిజన రైతులు తమ భూములు ఇవ్వబోమని అన్నందుకు,ఏ తప్పు చేయని వారిపై అక్రమంగా కేసులు బనాయించి,చిత్ర హింసలు పెట్టి వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి 40 రోజులుగా జైళ్లలో నిర్బంధించిన సంఘటనకు నిరసనగా మంగళవారంహుజూర్ నగర్ లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ లగ చర్ల రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి,వారిని వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో అబద్ధపు హామీలతో రైతన్నల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, దేశానికి అన్నం పెట్టే అన్నదాత చేతికి బేడీలు వేసిందని మండిపడ్డారు.ఒక పక్క ఫార్మా విలేజ్ ను వెనక్కి తీసుకున్న ప్రభుత్వం,మరొకపక్క పారిశ్రామిక కారిడార్ పేరుతో రైతన్న భూములను గుంజుకోవాలని ప్రయత్నం చేస్తుందని,ఇది దుర్మార్గమైన చర్య అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ గౌడ్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, డిసిసిబి డైరెక్టర్లు దొండపాటి అప్పిరెడ్డి, కొమ్ము కరుణ, సైదులు,మాజీ జెడ్పిటిసి జగన్ పాల్గొన్నారు.



# ఎన్నికలలో దళితులకు ఇచ్చిన వాగ్దానాలు ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి

## -దూర్కే మోహన్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి

చెన్నూరు, డిసెంబర్ 17. (ప్రజా సంగ్రామం)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో దళితులకు ఇచ్చిన వాగ్దానం దళిత బంధు అంబేద్కర్ అభయహస్తం స్కీమును 12 లక్షలగా నిర్ణయించి ఇస్తామన్న వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం మంచిర్యాల జిల్లా కార్యదర్శి దూర్కె మోహన్ డిమాండ్ చేశారు. మంగళవారం రోజున చెన్నూరు పట్టణ కేంద్రంలోని చెన్నూరు ప్రెస్ క్లబ్ లో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వం దళితులకు ఇచ్చిన వాగ్దానం దళిత బంధు కొనసాగిస్తామని వాగ్దాన భంగానికి పాల్పడిందని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో దళిత బంధు పేరు మార్చి అంబేద్కర్ అభయస్తం పేరా 12 లక్షలు ఇస్తామనే వాగ్దానాన్ని నేటికి ఎక్కడా అమలుపరచలేదని తెలిపారు. వెంటనే ప్రభుత్వం అమలు చేయుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. నేటికీ ప్రభుత్వం ఎలాంటి విధి విధానాలు ప్రకటించలేదని కనీసం అర్హుల జాబితా ఎంపికకు కూడా ప్రయత్నం చేయడం లేదని అన్నారు. ప్రభుత్వం అమలు చేయని పక్షంలో జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన దళితులను ఏకం చేసి దళితబంధు కోసం ఉద్యమ పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అమలయ్యే స్కీములను పూర్తిగా రద్దు చేశారని వెంటనే యాక్షన్ ప్లాన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కులాంతర వివాహితులకు ఇవ్వాల్సిన పారితోషకాన్ని మూడు సంవత్సరాలుగా ఇవ్వడం లేదని వెంటనే ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఇండస్ట్రియల్ ద్వారా అమలయ్యే స్కీముకు గత నాలుగు సంవత్సరాలుగా సబ్సిడీ పడడం లేదని అన్నారు. దళితులకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానం అమలు కావడం లేదని పేరుకే పథకాలు కొనసాగిస్తామని ఆర్భాటాలు చేస్తున్నారు తప్ప అమలుకు నోచుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో స్వాతంత్రం నుంచి 76 సంవత్సరాల దాటిన మంచిర్యాల జిల్లాలో రోజురోజుకు దళితుల మీద దాడులు దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని, ప్రభుత్వం పోలీసులు శాఖ అధికారులు ప్రతినెల సివిల్స్ డే సందర్భంగా గ్రామీణ ప్రాంతాలలో కుల వివక్షపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని నిబంధన ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో అమలుపరచడంలో విఫలమయ్యారని, తక్షణమే గ్రామాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని కోరుతున్నామని మోహన్ పేర్కొన్నారు. అనంతరం కేవీపీఎస్ చెన్నూరు మండల కన్వీనర్ గా కనుకుంట్ల వెంకట్రాజ్, కో కన్వీనర్ గా దాసరి చందులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు జుమిడి కుమార్, దుర్గం తిరుమలరాజు, సమ్మయ్య, దొబ్బల రాజేష్, నూకల సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల సమస్యల పరిష్కరమే సీఐటీయు లక్ష్యం

## -కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలి

## -సీఐటీయు మండల కన్వినింగ్ కన్వీనర్ గా శారదా ఎన్నిక

చెన్నూర్, డిసెంబర్ 17. (ప్రజా సంగ్రామం)

చెన్నూరు సీఐటీయు మండలం కన్వినింగ్ కమిటీ సమావేశం మంగళవారం రోజున తాపీ మేస్త్రి సంఘం భవనంలో జరిగింది. ఈ సమావేశానికి దుంపల రంజిత్ కుమార్ సిఐటియు జిల్లా కార్యదర్శి హాజరై మాట్లాడుతూ .. కేంద్ర బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి నేటి వరకు కార్మికుల సమస్యలు మాత్రం ప్రభుత్వాలు పరిష్కరం చేయలేదు.కార్మిక చట్టాలను రద్దు చేసి, కార్మిక కోడ్ లను తీసుకొచ్చి కార్మిక హక్కులను కలరాస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలి.అదే విదంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎన్నికల ముందు ఇచ్చిన అనేక హామీలు అమలు చేయలేదు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేర్చే దాంట్లో స్కిం వర్కర్ల పాత్ర కీలకం. కానీ స్కిం వర్కర్ల సమస్యలు నిత్యం పెరిగితున్న ప్రభుత్వం మాత్రం వేతనాలు పెంచడంలో నిర్లక్ష్యంగా వ్యవహారిస్తుంది.అంగన్వాడీ ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రిటర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రెండు లక్షలు ఆయలకు లక్ష రూపాయలు వెంటనే చెల్లించాలి.జిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి. మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం, జీతంలో సగం పెన్షన్, ఉద్యోగ భద్రత హెల్త్ కార్డులు ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలి.లేకుంటే భవిష్యత్తులో ఆందోళన పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.కార్యక్రమం అనంతరం నూతన మండల కన్వీనర్ గా శారదా ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమంలో బోడేంకి చందు వృత్తి దారుల సంఘం జిల్లా కార్యదర్శి, ఉమారాణి ఐద్వా జిల్లా నాయకురాలు,ప్రవీన,విజయ, రాజేశ్వరి, సుమలత, కరీమా, గట్టక్కతదితరులు పాల్గొన్నారు.



EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY SAGARAPU PRASAD......PRINTED AT GCC DIGITAL PRINTS SHOPNO 5, GROUND FLOUR 9-40, LALITHA NAGAR,DILSUKH NAGAR RANAGA REDDY DIST, HYDERABAD500060.PUBLISHED AT PRASAD SAGARAPU HNO.4-9-77/2 LBC/P6 LAXMI BHAVANI COLONY,BAGH HYATH NAGAR,RANAGA REDDY, HYDERABAD-501505, EDITOR PRASAD SAGARAPU...RNI TITLE CODE TELTEL/2023/85127,MEIL ID ...Praja sangramam2023@Gmail.com TELANGANA,ANDHRA PRADESH.. PH 9959818159...